కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 6 నవంబర్ 2025 | 16 పేజీలు






నేటి నుండి.. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు

# నిలిపివేస్తున్నాం..

రాష్ట్ర కాటన్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రవీందర్ వెల్లడి..

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయల అప్పులు చేసి పత్తి పంటలకు పెట్టుబడిలు పెట్టిన అతివృష్టి, అనావృష్టిల వల్ల రైతన్నలు పత్తి పువ్వులా గా నేలరాలి పోతున్నారు. అప్పుల ఊబిలో కూరి మసకబారి పోతున్నారు. చివరికి రైతులు బ్రతుకులు గుడ్డి పత్తిలా తయారయ్యాయి.

# బీజపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్

## ముగ్గురు మావోయిస్టుల మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యం లో మరోమారు కాల్పుల మోతతో దద్దరిల్లాయి. బీజపూర్ జిల్లా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలోని అన్నారం మరిమల్ల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ముగ్గురు మావో యిస్టులు మృతిచెందారు. తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తూన్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో సిఆర్పిఎఫ్ డిఆర్జి ఎస్టిఎఫ్ బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో మావోయిస్టులు తారస పడటంతో ఇరువైపుల నుండి హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలతో పాటు ఆయుదాలు, పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.



## రాజన్న భీమన్న క్షేత్రం

# కార్తీకమయం..

2లో

### శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

### 365 వత్తులతో దీపాలు వెలిగించిన మహిళలు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర క్షేత్రంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. 365 వత్తులతో మహిళలు నేతి దీపాలు వెలిగించారు. పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. కార్తీక మాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దాన ధర్మాలు, ఉపవాసాలు, అనంత పుణ్య ఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్న, ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక ఆనందమ య వాతావరణం, పూజలు, అన్నదానం, జపం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

# సీసీఐ కొర్రీ.. రైతు వర్రీ

2లో



ఎకరాకు ఏడు క్వింటాల్ పత్తి కొంటారటా మిగితా పత్తి ఎవరికీ అమ్మాలి

- పరోక్షంగా దళారులను ప్రోత్సహిస్తున్న సర్కార్
- కసాప్ కిసాన్ యాప్‌తో రైతుకు కష్టాలు
- ఆకాల వర్షాలతో తడిసిన పత్తి
- 8నుంచి 12 తేమ శాతం ఉంటేనే మద్దతు ధర
- దిక్కుతోచని స్థితిలో రైతు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:ఖరీఫ్ సీజన్ పత్తి రైతుకు కలిసిరాలేదు. ఒక పక్క ప్రకృతి పగ పట్టగా,మరో పక్క సర్కార్ పత్తి కోనేందుకు కొర్రీలు పెడుతోంది.సీజన్ ప్రారంభం నుంచి భారీ వర్షాలు, తుఫాన్ దాటికి పత్తి పంట తీవ్రంగా నష్టపోయి, పత్తి రైతు దిగాలుగా ఉన్నారు. ఈసారి కూడా గడ్డు కాలమే దాపురించబోతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏటా ఆలస్యంగా సెంటర్లు ప్రారంభిస్తుండటంతో రైతులు నష్టాలు సవిచూస్తు న్నారు. జిల్లా రైతు లకు సర్కారు తీరుతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోంది. ఓ వైపు 812శాతం తేమ నిబంధనలకుతోడుగా కసాప్ కిసాన్ స్లాట్ బుకింగ్ ఉంటేనే కొనుగోళ్లు చేస్తామంటూ ఖచ్చితంగా చెబుతుండటం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

## రాజన్న భీమన్న క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందడి

– శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

– ఆలయాలకు పోటెత్తిన భక్తులు

– 365 వత్తులతో దీపాలు వెలిగించిన మహిళలు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర క్షేత్రంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. 365 వత్తులతో మహిళలు నేతి దీపాలు వెలిగించారు. పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. కార్తీక మాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దాన ధర్మాలు, ఉపవాసాలు, అనంత పుణ్య ఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్న, ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక ఆనందమయ వాతావరణం, పూజలు, అన్నదానం, జపం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా దీపారాధన శ్రేష్టమని, దీన్ని నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వ పాపాలు తొలిగిపోయి మోక్ష ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి గుర్తుగా తులసి చెట్టు వద్ద మహిళలు 365 వత్తులను నేతితో వెలిగిస్తారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో తలంటు స్నానం చేసి, పూజలు చేసి, ఆయాలను సందర్శిస్తారు. శివుని ఆరాధించే భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రదోష కాలంలో స్వామికి అభిషేకం చేసి, మారేడు దళాలతో పూజలు చేస్తారు.

### రాజన్న భీమన్న క్షేత్రంలో భక్తజన సందోహం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, భీమేశ్వర క్షేత్రం భక్తులతో జన సందోహంగా మారింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. బుధవారం ఒక్క రోజే 30వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



### కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. షిఫ్ట్ పద్ధతిన భక్తులకు సత్యనారాయణ వ్రతాలు చేసుకునే విధంగా వీలు కల్పించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన గావించారు. రాత్రి 7గంటలకు ఆలయం ముందు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలా తోరణం చూసేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి 9గంటలకు నిషి పూజ చేశారు. అనంతరం స్వామివారికి మహాపూజ జరిపించారు.



# సీసీఐ కొర్రీ.. రైతు వర్రీ

ఎకరాకు ఏడు క్వింటాల్ పత్తి కొంటారటా

మిగితా పత్తి ఎవరికీ అమ్మాలి

పరోక్షంగా దళారులను ప్రోత్సహిస్తున్న సర్కార్

కసాప్ కిసాన్ యాప్‌తో రైతుకు కష్టాలు


ఆకాల వర్షాలతో తడిసిన పత్తి

**8నుంచి 12 తేమ శాతం ఉంటేనే మద్దతు ధర**

దిక్కుతోచని స్థితిలో రైతు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**ఖరీఫ్ సీజన్ పత్తి రైతుకు కలిసిరాలేదు. ఒక పక్క ప్రకృతి పగ పట్టగా,మరో పక్క సర్కార్ పత్తి కోనేందుకు కొర్రీలు పెడుతోంది.సీజన్ ప్రారంభం నుంచి భారీ వర్షాలు, తుఫాన్ దాటికి పత్తి పంట తీవ్రంగా నష్టపోయి, పత్తి రైతు దిగాలుగా ఉన్నారు. ఈసారి కూడా గడ్డు కాలమే దాపురించబోతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏటా ఆలస్యంగా సెంటర్లు ప్రారంభిస్తుండటంతో రైతులు నష్టాలు సవిచూస్తున్నారు. జిల్లా రైతు లకు సర్కారు తీరుతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోంది. ఓ వైపు 812శాతం తేమ నిబంధనలకుతోడుగా కసాప్ కిసాన్ స్లాట్ బుకింగ్ ఉంటేనే కొనుగోళ్లు చేస్తామంటూ ఖచ్చితంగా చెబుతుండటం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. మరోవైపు ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కొనుగోలు చేస్తామని చెబుతుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పత్తిని ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నిస్తున్నారు. తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతు నుంచి మొత్తం పత్తిని సేకరించకపోవడం ఏమిటని రైతు అడుగుతున్నారు. స్లాట్ బుకింగ్ విషయంపై అవగాహన కల్పించడంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మొద్దు నిద్ర అవలంభిస్తోంది. రైతులకు సహాయకారిగా ఉండాల్సిన ఏఈవోలు, ఏవోలు ఇతరత్రా విధుల్లో ఉండటంతో అందుబాటులోకి రావడం లేదు. ఈ సారి కూడా పత్తి రైతు నష్టపోతున్నాడు. జిల్లాలో ఇప్పటికే పల్లెల్లో వ్యాపారులు పత్తిని అందిన కాడికి దోచుకుంటున్నారు. పత్తివిక్రయానికి కసాప్ కిసాన్ స్లాట్ కష్టాలుసీజన్ ప్రారంభం నుంచి పత్తి రైతుకు కష్టాలు వెంటాడుతున్నాయి.నానా కష్టాలు పడి పండించిన పత్తిని అమ్ముకునేందుకు తిప్పలు తప్పడం లేదు. రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రానికి తీసుకు రావడానికి ముందు కపాస్ కిసాన్ యాప్ లో వ్యవసాయ అధికారులు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరమే స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కపాస్ కిసాన్ యాప్ లో ముందుగానే పట్టా పాస్బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ ప్రతులను జత చేయాల్సి ఉంటుంది. ఒకవేళా స్లాట్ బుకింగ్ చేసుకున్న తారీఖునా అనివార్య కారణాలతో పత్తిని అమ్ముకోక పోతే, తిరిగి అదే రోజు స్లాట్ బుకింగ్ రద్దు చేసుకోవాలనే నిబంధన పెట్టారు. ఇలా మూడు సార్లు మాత్రం స్లాట్ బుకింగ్ కు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత స్లాట్ బుకింగ్ కు అవకాశం ఉండదు. ఒక వేళా మూడు స్లాట్ బుకింగ్ లో పత్తిని అమ్ముకోలేని రైతుల పరిస్థితి అగమ్యగొచరంగా తయారవుతుంది. అదేవిధంగా తేమ శాతం 8 ఉంటే క్వింటాకు రూ.8110 లు మద్దతు ధర చెల్లిస్తున్నారు. అంతకు మించితే ఒక్కో శాతానికి రూ.81 చొప్పున కోత విధిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని తీసుకు వచ్చే పత్తిలో 12శాతం లోపు తేమ ఉంటేనే కొంటున్నారు. దాటితే తిరిగి పంపిస్తున్నారు. తేమ విషయంలో వెసులుబాటు కల్పించాలని రైతులు కోరుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. జిల్లాలో ఐదు సీసీఐ కేంద్రాలను ప్రారంభించారు. అందులో వేములవాడ మండలం లో రెండు, కోనరావుపేట లో ఒకటి, ఇల్లంతకుంట మండలం లో ఒకటి ప్రారంభించారు. జిల్లా లో పత్తి పంట 46385 ఎకరాల్లో సాగు చేయగా, కోనరావుపేట లో 4800 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ఏది ఏమైనా ఈ ఖరీఫ్ సీజన్ కలిసిరాకపోవడం తో రైతు వర్రీ గా ఉన్నాడు. ఇప్పటికైనా సర్కార్ పునరాలోచన చేసి పత్తి రైతు పంట ను అమ్ముకునేందుకు నిబంధనలు సడలించాలని కోరుతున్నారు.క్వింటాల్ కు రూ.10 వేలు చెల్లించాలి అనుపాటి భూమిరెడ్డి, పత్తి రైతు కనగర్తిరైతు కష్టాలు వెన్నంటే ఉంటాయి. ఈ ఏడాది మాత్రం ఎక్కువయ్యాయి. పత్తి సాగు చేసినప్పుడు వానలతో కష్టాలు అయితే పత్తిని అమ్ముకునేతప్పుడు సీసీఐ పెట్టిన కొర్రీలతో కష్టాలు పడుతున్నాం. ఎకరాకు కేవలం 7 క్వింటాల్ పత్తి కొంతమండం రైతు ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వరుస వానలతో పత్తి తడిసి ఉండగా తేమ శాతం తక్కువ ఎలా వస్తుంది. ఎకరాకు 12 క్వింటాల్ లు తీసుకోవాలి. నిబంధనలు పూర్తిగా ఎత్తివేయాలి.









## నేటి నుండి.. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నాం..

రాష్ట్ర కాటన్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రవీందర్ వెల్లడి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయల అప్పులు చేసి పత్తి పంటలకు పెట్టుబడిలు పెట్టిన అతివృష్టి, అనావృష్టిల వల్ల రైతన్నలు పత్తి పువ్వులాగా నేలరాలిపోతున్నారు. అప్పుల ఊబిలో కూరి మసకబారి పోతున్నారు. చివరికి రైతులు బ్రతుకులు గుడ్డి పత్తిలా తయారయ్యాయి. ఒకపక్క అప్పుల వాళ్ల వేదింపులు, మరోపక్క కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అధికారులు ఈయేడు రైతుల నుండి పత్తి కొనుగోళ్లకు వారు పెట్టిన నిబంధనలు రైతాంగానికి ఊరితాళ్ల లాగా మారుతున్నాయని, జిన్నింగ్, ప్రిస్సింగ్ మిల్లులలో పనులు లేక కూలీలు రోడ్డున పడుతున్నారని రైతులపై పెట్టిన నిబంధనల సడలింపు కోసం డిమాండ్ చేస్తూ గురువారం 6వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా 322 మిల్లుల యాజామాన్యాలు ప్రైవేట్ రంగంలో పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ కాటన్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి జమ్మికుంటలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండాయా అధికారులు జాబ్ వర్క్ టెండర్ ఫైనలేజేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మొత్తానికి పిలువాయి రేటు 1440 రూపాయలుగా నిర్ణయించిందని, 322 కాటన్ జిన్నింగ్ పరిశ్రమలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేయడం జరిగిందని, దీనిని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానంలో వెసులు బాటు కల్పించి అన్ని మిల్లులను నడిపే విధంగా సరుకు అలాట్‌మెంట్ చేస్తామని మంత్రి ఇచ్చిన హామీ ఇప్పటి వరకు సిసిఐ అధికారులు అమలు చేయకపోవడం దురదృష్ట కరమని రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రెడ్డి వెల్లడించారు. దీని ఫలితంగా జాబ్ వర్క్ అలాట్‌మెంట్ కొన్ని మిల్లులకు జరిగి మిగితా చాలా మిల్లులకు అలాట్ మెంట్ లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలోని కాటన్ మిల్లులకు అనేక ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కూలీలు ఇక్కడ మిల్లులు నడవక, పని లేక వెనుతిరిగి పోతున్నారని రవీందర్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ఇప్పటికి అనేక మిల్లులు నడవలేని పరిస్థితులు ఎర్పడగా, మరికొన్ని మిల్లులు మూతపడే పరిస్థితులు దాపరించాయని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. మిల్లులను నడపాలని ప్రభుత్వం కాపస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎదురువుతున్న ఇబ్బందులపై సిసిఐ అధికారులు రైతులు పండించిన పత్తి పంటను కొనడానికి ఎకరాకు 12క్వింటాళ్ల పరిమితిని ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాల్‌క తగ్గించడం వల్ల రైతులు మిల్లులకు వచ్చిన తర్వాత ఎదురవుతున్న నిబంధనల కఠినతరం వల్ల రైతులతో పాటు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ దృష్టికి గత నెల 30న విన్నవించినప్పటికి ఈరోజు వరకు పరిష్కారం చూపించకపోవడం రైతులను, మిల్లర్లను ఇబ్బందులకు గురిచేసినట్లు కాదా..? అంటూ రవీందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ సమస్యలపై రాష్ట్ర కాటన్ అసోసియేషన్ ఈ నెల 2వ తేదిన మరో వినతి పత్రం ఇచ్చినప్పటికి సిసిఐ నుండి స్పందన లేకపోవడంతో ఆరోవ తేది గురువారం నుండి ప్రైవేట్, సిసిఐ పత్తి కొనుగోళ్ల నిరవధికంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేయాలని రాష్ట్ర సంఘం తీర్మానించినట్లు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మార్కెటింగ్ శాఖ అధికారులు తక్షణమే సమస్యలపై పరిష్కారం చూపాలని రైతాంగాన్ని ఆదుకోవాలని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌కు సమాచారం అందిచడం జరిగిందన్నారు. గురువారం నుండి ప్రైవేట్, సిసిఐ పత్తి కొనుగోళ్లు చేసే అధికారులు నిరవధికంగా కొనుగోళ్లు బంద్ చేయటకు నిర్ణయించడం జరిగిందని ఈ అనివార్యపరిస్థితులను రైతు సొదరలు దయచేసి వ్యవసాయ మార్కెట్‌లకు గానీ, కాటన్ జన్నింగ్ మిల్లులకు గానీ, పత్తిని తీసుకురావద్దని, వచ్చి ఇబ్బందులకు గురికావద్దని రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి తన ప్రకటనలో వెల్లడించారు.

# గడ్డపారతో దొంగతనం చేసే ఘనుడి అరెస్టు..

## బంగారం, వెండి, నగదు స్వాధీనం..




జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
హత్యలు, దోపిడిలు, దొంగతనాలు చేయడం ఆ నేరస్తుడి వృత్తి అప్పటికి మూడు పెళ్లిళ్లు చేసుకుని, అందులో ఒక భార్యను 15సంవత్సరాల క్రితం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ శివారులోని ఎఫ్‌సిఐ గోదాంల వద్ద హత్య చేసిన సంఘటనలో యావజ్జీవ శిక్ష అనుభవించిన సోమ సారయ్య జైలులో మంచి ప్రవర్తనతో రెండు సంవత్సరాల క్రితం జైలు నుండి విడుదలయ్యాడు. అయిన అతని ప్రవర్తన ఎలాంటి మార్పులు రాక యధావిధిగా దొంగతనాలు చేస్తూ రెండు, మూడు జిల్లాల నుండి పోలీసులను తప్పించుకుని తిరుగుతున్నాడు. గత ఐదు మాసాలుగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో సారయ్య దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించిన జమ్మికుంట పోలీసులు గత వారం రోజులుగా సీసి కెమెరాల ఆధారంగా నిందుతుని కోసం వెతకసాగారు. బుధవారం మోత్కులగూడెం ప్రాంతంలో వాహనాల తనిఖీ చేస్తుండగా టిజి25టి 0229 ఆటో తనిఖీ చేయగా, ఆటోలో ఎరుపు రంగు గడ్డపార ఆటోలో పైకి కట్టి ఉందని డ్రైవర్‌ను విచారించగా తన పేరు సోమ సారయ్య అని, తాను జమ్మికుంట హౌసింగ్‌బోర్డుకాలనీ వాసుదని వెల్లడించాడు. పాత నేరస్తుడు కావడంతో సారయ్యను విచారించగా, తానే దొంగతనాలకు పాల్పడ్డాడని పోలీసులు వివరణలో వెల్లడించాడు. దీనితో సారయ్యను పోలీసులు అరెస్టు చేసారు. పోలీసుల విచారణలో నిందితుడు సారయ్య ధర్మారం గ్రామంలో ఇంటి తలుపులు పగులగొట్టి నాలుగు తులాల బంగారం, నగదు ఎత్తుకెళ్లిన సంఘటన ఒకటి కాగా, పట్టణంలోని కళ్యాణ్ జ్యువెల్లర్స్ షెటర్ పగులగొట్టి రెండు కిలోల వెండి, రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన, కొండూరి కాంప్లెక్స్ నుండి కిరాణ్ షాపు నుండి 20వేల రూపాయల నగదు, రాచపల్లి ప్రభుత్వ పాఠశాల ముందు తలుపులు పగుల గొట్టి ల్యాప్ టాప్ బ్యాగుతో సహా ఎత్తుకెళ్లిన సంఘటన గత నాలుగు రోజుల క్రితం వీణవంక రోడ్డులో ఎస్ఎల్ఎస్ జ్యువెల్లరీ షెట్టర్లు గడ్డపారతో పైకి లేపి 5గ్రాముల బంగారు ముక్కు పుడుకలను ఎత్తుకెళ్లినట్లు సారయ్య పోలీసుల విచారణలో వెల్లడించినట్లు బుధవారం సాయంత్రం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి వి మాధవి సిఐ రామకృష్ణలు వెల్లడించారు. నిందితుడు సారయ్య 15సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇండ్లను, షాపులను ఎంపిక చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఏసిపి మాధవి వెల్లడించారు. ఈ దోపిడిల సంఘటనలో జమ్మికుంట ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బంది గౌస్, వప్పు, పలువురిని పనితీరును ఏసిపి మాధవి అభినందించారు. నిందితుడు సారయ్యను అరెస్టు చేసి నిందితుడు సారయ్యను రిమాండ్‌కు తరలించారు.

# నేరాలు-దారుణాలు

## కారు బైకు ఢీ .. ఇద్దరికీ తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని నీరుకుల్ల బ్రిడ్జి పైన కారు బైక్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వేగురుపల్లి గ్రామానికి చెందిన బత్తిని వీరస్వామి, నందికొండ రామ్‌రెడ్డి అయ్యప్ప మాల వేసు కుని వేగురుపల్లికి తిరుగు ప్రయాణం చేస్తుండగా నీరుకుల్ల బ్రిడ్జి మీద కారు బైకును ఢీ కొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలై కాళ్లు విరిగాయి. సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఎమర్జెన్సీ టెక్నీషియన్స్ దాసారపు సంపత్ , పైలెట్ కారంగుల సంపత్ కుమార్ అత్యవసర వైద్య నిపుణుల సలహాలు తీసుకొని గాయాలైన వారికి ప్రథమ చికిత్స అందించి సుల్తానాబాద్ ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు . ప్రస్తుతానికి ఇద్దరు క్షేమంగా ఉన్నారనీ వైద్యులు పేర్కొన్నారు.

## ఉరి వేసుకొని వృద్ధుని ఆత్మహత్య

ఓదెల, ప్రభాతవార్త:
ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామానికి చెందిన భీమరి భూమయ్య తండ్రి వీరయ్య వయసు 87 కులం ముదిరాజ్ అను వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుంచి కిడ్నీ వ్యాధి నొప్పితో బాధపడేవాడని కిడ్నీ వ్యాధి నొప్పి భరించలేక జీవితం పై విరక్తి చెంది నిన్న రాత్రి తన ఇంటిలో ఉరివేసుకొని చనిపోయినాడని అతని కుమారుడైన భీమరి రాజయ్య అను వ్యక్తి పొత్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఇట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ కిషన్ తెలిపినారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్ల పట్టివేత

### ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లను మండలంలోని ఓడేడు శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. బుధవారం తెల్లవారు జామున సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓడేడు శివారులో 2 ఇసుక ట్రాక్టర్లు అనుమానాస్పదంగా కనిపిం చాయని తెలిపారు. దీంతో అక్కడికి వెళ్లి విచారించి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి టిఎస్ 25 ఎ 6351, టిఎస్ 22 జి 5168 నెంబర్ గల ట్రాక్టర్లను, డ్రైవర్లు పొలం రమేష్, ఈసంపల్లి సంతోష్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య కు పాల్పడగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండలం లో చోటు చేసుకుంది. ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీమాజు పల్లి గ్రామానికి చెందిన సింగారం చిన్న మల్లయ్య (81) గత నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు పలు ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్న నయం కాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది గత నెల 17వ తేదీన ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు అక్కడినుండి సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించాడని మృతుడి కుమారుడు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన్న ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిఎన్‌జిఓ) కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ మాలతి దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. కుటుంబ సమేతంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిత్యాన్నదాన ట్రస్ట్‌కై రూ.లక్ష విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులున్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్యయత్నం

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:
పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో బుధవారంచోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మ్యాదరి మధుకర్ (48) అనే వ్యక్తి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. బాధితుడికి భార్య రాధిక ఉన్నారు.

## బావిలో దూకి మహిళా ఆత్మహత్య

జూలపల్లి,ప్రభాతవార్త:
జూలపల్లి మండలం కోనరావుపేటకు చెందిన గుండా లలిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం కోనరావుపేట గ్రామానికి చెందిన గుండ లలిత కూలి పని చేస్తూ తన ఇద్దరు పిల్లలు పోషించుకుంటూ, జీవనం సాగిస్తుందని, గత మూడు సంవత్సరాల క్రితం నుండి అనారోగ్యంతో షుగర్, అల్సర్, లివర్ వ్యాధులతో బాధపడుతూ ఉండగా వివిధ ఆసుపత్రుల్లో చూపించినారు. అయినా కూడా ఎన్ని మందులు వాడినా ,ఆరోగ్యం కుదుట పడక క్షీణించి గత నెల 6 10 2025 రోజు కరీంనగర్ లోని కార్తీక్ ఆసుపత్రి లో చూపించగా ఇన్ని సంవత్సరాల నుండి మందులు వాడుతున్నా కూడా ఆరోగ్యం బాగుపడతలేదని బుధవారం ఉదయం అందాజా 11:30 గంటలకు తన కూతురు అవని కి వాష్ రూమ్ కి వెళ్తానని చెప్పి ,తిరిగి రాకపోగా ఒక్కసారిగా బావిలో నుంచి పెద్ద శబ్దం రావడంతో వెంటనే వెళ్లి చూడగా బావిలో మునిగిందని తెలువగా వెంటనే వెళ్లి పాతల్లగరిగే సహాయంతో పోతు శ్రీనివాస్ బావిలో నుండి శవం ను బయటికి తీసి ,పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి సుల్తానాబాద్ కు తరలించారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.

## మంథనిలో వైభవంగా గంగా హారతి

మంథని ప్రభాతవార్త:



గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో మంథని లో గంగా మహాహారతి కార్యక్రమం బుధవారం వైభవో పేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రామవికాస్ విభాగ్ సంయోజక్ జంగపెల్లి రాజేష్ మాట్లాడుతూ 14 వేల కిలోమీటర్లు ప్రవహిస్తున్న నది తీరము పుణ్యక్షేత్రాల నిలయం బాసర నుండి మొదలు లోని తెలంగాణాలో భద్రాచలం వరకు హిందూ సంస్కృతి దేవాలయాల కేంద్రాలుగా వేలాది సంత్సరాలు గా కొనసాగుతూ వస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గోదావరి హారతి 2012వ సంవత్సరాలనుండి తెలంగాణాలోని గోదావరి తీర ప్రాంతలైన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హెడ్గేవార్ జన్మస్థలం అయినా కందకుర్తి నుండి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు అనంతరం గోదావరి మాతకు కుంభహారతి నక్షహారతి కర్పూర హారతి దూపహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కొత్త శ్రీనివాస్ గుప్తా గర్రెపెల్లి వెంకన్నమేడగొని రాజమౌళి గౌడ్ బత్తుల సత్యనారాయణ,నాంపల్లి రమేష్ బోయిని నారాయణ నరముళ్ల కృష్ణ, రావుల సతీష్ కొమురవెల్లి హరీష్ గుప్తా, మాదాడి నరేందర్ రెడ్డి, ఇజంపల్లి వెంకన్న సామల అశోక్ ,బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికునికి తీవ్ర గాయాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
విధుల నిర్వర్తించేందుకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై సింగరేణి కార్మికుడు కోట ప్రదీప్ తీవ్రంగా గాయపడ్డాడు. విధుల్లో పాల్గొనేందుకు సింగరేణి ఎఎల్‌పి మైన్‌కు టిజి 19 2354 నంబర్ గల తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కోట ప్రదీప్‌ను గోదావరిఖని నుంచి మంథనికి వెళ్తున్న టిఎస్ 22 టి 7083 నెంబర్ గల ఆర్టీసీ బస్సు సుందిళ్ల మూల మలుపు వద్ద ఢీకొట్టింది. దీంతో ప్రదీప్ కాలు, చేయి విరిగింది. గమనించిన స్థానికులు సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడికి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోట ప్రదీప్ సోదరుడు కోట ప్రవీణ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు తెలిపారు.




# శివారు ప్రాంతాలపై మక్కువ తక్కువనా...?

**అభివృద్ధి చెందిన వార్డులతో పాటు శివారు ప్రాంతాలకు సైతం సమాన నిధులు కేటాయింపులా..?**
**ఐదు వార్డులకే రూ. సుమారు 6.7 కోట్లా...?**
**రూ. 18.70 కోట్ల నిధులకు ప్రపోజల్స్ శివారు ప్రాంతాలకు నిధుల కేటాయింపులు పెంచాలి**



**కోరుట్ల, ప్రభాతవార్త :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే దిశలో కోరుట్ల మున్సిపాలిటీకి సైతం ప్రభుత్వం గత నెల 25న యుఐడిఎఫ్ రూ. 18.70 కోట్లు నిధులు కేటాయించింది. ఈ నిధులతో సుమారు 12 పనులకు ఈ నిధులు వాడుకోవాలంటూ జీవో ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిధులకు సంబంధించి మున్సిపల్ అధికారులు 12 పనులకు గాను అంచనా కేటాయింపులు చేశారు. ఇట్టి పనుల్లో మద్దుల చెరువు, పిటి గార్డెన్, కల్లూరు రోడ్డు వరకు వరద నీరు తొలగించేందుకు మురికి కాలువ కట్టేందుకు రూ. 2.7కోట్లు, అష్టలక్ష్మి టెంపుల్ నుండి మద్దుల చెరువు వరకు వరదనీరు కాలువకు 1.5 కోట్లు, సురేఖ నర్సింగ్ హోమ్ నుండి మురికి కాలువ నిర్మాణానికి రూ. 50లక్షలు, వినోబా రోడ్డు నుండి శ్రీనివాస రోడ్ వరకు సిసి రోడ్ నిర్మాణానికి రూ.45 లక్షలు జాతీయ రహదారి నుండి కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, బిలాల్ పుర నుండి వేములవాడ రోడ్డు వరకు వాటర్ డ్రైన్కు బిలాల్ పుర నుండి వేములవాడ రోడ్డు వరకు వాటర్ డ్రైన్ కు రూ. 40 లక్షలు, వర్షపు నీటి ప్రవాహం కోసం లైన్స్ క్లబ్ నుంచి మద్దుల చెరువు వరకు కాలువ నిర్మాణానికి రూ. 1.5కోట్లు, పట్టణంలోని 33 వార్డులకు గాను ఇంటర్నల్ సిసి, బిటి రోడ్స్, మురికి కాలువలు నిర్మాణాల కోసం రూ. 8.45 కోట్లు, కోరుట్ల మున్సిపల్ పరిధిలో గల పార్కు కు రూ. 2కోట్లు, అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి కొరకు రూ.20 లక్షలు, మహాలక్ష్మి ఆలయానికి వెళ్లే వాగు వద్ద కల్వర్టు నిర్మాణానికి రూ.15 లక్షలు, బస్టాండ్ వెనుకవైపు గల భీమునిదుబ్బ రమేష్ కిరాణం వరకు రూ. 35 లక్షలు నిధుల కేటాయింపులు జరిపి ప్రపోజల్ ను ఉన్నతాధి కారులకు పంపారు. ఇదిలా ఉండగా పట్టణ శివారు ప్రాంతాలైన ఆనంద్ నగర్, నక్కలగుట్ట మాదాపూర్ కాలనీ, అర్బన్ కాలనీ, ఏసుకొని గుట్ట వంటి కాలనీలో ఏర్పడి సుమారు 15 ఏళ్ల దాటినప్పటికీ ఇప్పటివరకు ఆ ఏరియాలో సరైన మురికి కాలువలు, సిసి రోడ్లు వంటి ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అభివృద్ధి చెందిన కాలనీలకు సమానంగా అభివృద్ధి చెందని కాలనీలకు సైతం కేటాయింపుల పట్ల పట్టణ ప్రజల నుండి విమర్శలు వెలివెత్తుతున్నాయి. కేవలం ఐదు వార్డులకు సంబంధించిన వరద ప్రభావిత ప్రాంతాలకు సుమారుగా రూ. 6.7కోట్ల నిధుల కేటాయింపులు జరిపి ప్రపోజల్ పంపించడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ప్రభావానికి లోనై ఇబ్బందులకు గురవుతున్న ప్రజల శ్రేయస్సు ముఖ్యమైనప్పటికీ శివారు ప్రాంతాలను అభివృద్ధి చెందడం కూడా అంతే ముఖ్యమంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అభివృద్ధి చెందిన కాలనీలకు సమాన నిధులు కాకుండా, శివారు ప్రాంతాలకు ఎక్కువ స్థాయిలో నిధుల కేటాయింపుల ద్వారా ఆ కాలనీలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం వచ్చిన 18.70 కోట్లలో ప్రపోజల్ పంపడంలో అధికారులు ఆచితూచి వ్యవహరించి, అభివృద్ధి చెందని ప్రాంతాలపై దృష్టి సారించాలని శివారు ప్రాంతాల ప్రజల కోరుతున్నారు.

## భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఝాన్సీ రోడ్ గల మోచి సంఘ భవన నిర్మాణ అభివృద్ధి పనులను జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఏ పార్లమెంట్ సిగ్మెంట్లోని అభివృద్ధి పనులు చేస్తున్నారని నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి లో భాగంగా కోరుట్ల మోర్చి సంఘానికి మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సంఘానికి మూడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ కు మోచి సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ, ఓబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఎర్ర రాజేందర్, గిన్నెల శ్రీకాంత్, మేకల గణేష్, రాగం శెట్టి సాయి, మోచి సంగం అధ్యక్షులు రాచర్ల నారాయణ, కార్యదర్శి కొల్లేరు రాజేందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# రైస్ మిల్లులలో పారదర్శకమైన తనిఖీలను నిర్వహించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని రైస్ మిల్లులలో పారదర్శరకమైన తనిఖీలను నిర్వహించాలని నాయకులు ఆకుల రంజిత్ అన్నారు. కోరుట్ల పట్టణములోని అష్టలక్ష్మీ దేవాలయములో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలములో పౌరసరఫరాల శాఖ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 వేల కోట్ల అప్పులు ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు పత్రిక ముఖంగా ప్రకటించారు. రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలలో అవకతవకల గురించి సమగ్ర విచారణ పారదర్శక మైన వద్ద నిల్వల తనిఖీలు నిర్వహించాలని, రైస్ మిల్లుల మాఫియా వ్యాపారం గురించి అధికారులతో సమగ్ర విచారణ జరిపించా లన్నారు. 202223 రబీ సీజన్ బకాయిలు రాబట్టుటలో రాష్ట్ర పౌర సరఫరాల యంత్రాంగం చాలా ఘోరంగా విఫలమైందన్నారు. ఈ సీజనకు గాను రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4500 కోట్లు నుండి 5000 కోట్ల బకాయిలు పేరుకపోయి ఉన్నాయని, 2020 నుండి ఇప్పటివరకు మూడు సీజన్ల యొక్క బియ్యం బకాయిలు ముట్టని రైస్ మిల్లులకు 202526 వాన కాలం వడ్లను అలాట్మెంట్ చేయడంలో గల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలను పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలని, రెండు పంటలలో రైతులకు బకాయిలు ఉన్న రూ. 5వందల బోనస్ వరి ధాన్యం డబ్బులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో నాయకులు కలాల చందు, పుల్లగుర్ల కొండల్రెడ్డి, భీమనాతి శ్రీధర్, నదుల సుదర్శన్, కటుకం రాజేశం, బోయ నర్సారెడ్డి, బోదాసు మహేష్, శేఖర్, తదితరులు రైతులు పాల్గొన్నారు



## భీమారంలో శ్రీ లొంకవెంకట లక్ష్మీనరసింహస్వామి జాతర, కళ్యాణం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండల కేంద్రంలోని శ్రీ లొంక వెంకట లక్ష్మీనరసింహస్వామి జాతర, కళ్యాణ మహోత్సవం కార్తీక మాసం పురస్కరించుకుని, పవిత్ర మైన కార్తీక పౌర్ణమి రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి భీమారం గ్రామస్తులే కాక, చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ జాతర, కళ్యాణ మహోత్సవం భీమారం ప్రాంతంలో భక్తి పారవశ్యాన్ని నింపింది.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ సేవ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడిక రాములు, చిలువేరు విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## 36వ సారి అయ్యప్ప మాల వేసుకున్న సాయిరాం గురూజీ

**కోరుట్ల ప్రభాతవార్త :**



పట్టణానికి చెందిన శ్రీ కంటేశ్వర సేవా సమితి అధ్యక్షుడు సాయిరాం గురూజీ 36వ సారి అయ్యప్ప స్వామి మాల వేసు కున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో 36వ సారి ప్రతి సంవత్సరం మాల వేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నా రన్నారు. వెంకటేశ్వర సేవా సమితి సభ్యులతో పాటు మిగతా స్వాములందరికీ తన వంతు సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు లేఖ రాసిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో రాయికల్ మండలం ఆలూరు గ్రామ మత్స్య పారిశ్రామిక ముదిరాజ్ సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారురాయికల్ మండల్ ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో దాదాపు 100కు పైగా మత్స్య చేపలు వృత్తిపై ఆధారపడి ఉపాధిపొందే ముదిరాజ్ కుటుంబాలు ఉన్నాయని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నుండి, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుల వృత్తులను ప్రోత్సహించుటలో భాగంగా ప్రత్యేకించి మత్స్యకారులు,వారి కుల వృత్తి పై వారికే అధికారం ఉండేవిధంగా,వేలం పద్ధతి లేకుండ సహకార సంఘాల ద్వారా,ఏ గ్రామపరిధిలో ఉన్న చేరువులు కుంటలైన ఆ గ్రామ పరిధిలోగల మత్స్యకారులకు మాత్రమే చేపలు పెంచుకొనుటకు అవకాశాలు ఉండే విధంగా ఆ గ్రామపరిధిలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మాత్రమే అవకాశాలు కలిల్పంబడే విధంగా చట్టాలు రూపొందించడం జరిగింది.ఈ పరిస్థితులలను రాయికల్ మండల్ ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో గల మత్స్యకారులకు ముదిరాజ్ కులస్తులకు సహకార సంఘం ఏర్పాటు చేయుటకు విజ్ఞప్తి చేయగా నిబంధనలకు అనుగునంగా గ్రామసభ తీర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఉండగా గ్రామస్తులు మత్స్య సహకార సంఘం ఏర్పాటు తీర్మాణం ఆమొదించలేక పోవటంతో ఆలూరు మత్స్య కారులు రాష్ట్ర ప్రభుత్వం నుండి కల్పించబడే రాయితీలు చేపనారు కల్పన, ప్రమాద బీమా సౌకార్యలతో పాటు ఇతర సౌకర్యాలు ఫిషింగ్ నెట్స్ చేపల విక్రయానికి సంభంధిత వాహనాలు ఏవికూడ సౌకర్యాలు పొందలేక పోతున్నారు.కావున జిల్లా కలెక్టర్ వాస్తవాలను పరిగణలోకి తీసుకొంటు రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా ఆలూరు రెవిన్యూ ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకు ప్రతిపాదన నివేదించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొన గలరని మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు సిక్కుమతంలో అతి పెద్ద పండగ గురునానక్ జయంతి పట్టణంలోని బుధవారం గురునానక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, మండల అధ్యక్షులు అంజిరెడ్డి లు పాల్గొని జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.... సమానత్వం, ప్రేమ, సేవకు ప్రతీక అయిన గురునానక్ జన్మదిన వేడుకలు బుధవారం సిక్కులు కీర్తన, అఖండ మార్గం, లంగర్ నిర్వహించడం ద్వారా గురు నానక్ బోధనలను గుర్తు చేసుకునారు. సేవ, దాతృత్వం, దేవుని పట్ల భక్తిని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేస్తారు. ఇటి జయంతి వేడుకలలో సుంకే ప్రశాంత్, చరణ్ సింగ్, బల్బీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా కార్తీకదీపోత్సవాలు

### - శివకేశవాలయాలలో అభిషేకాలు.. వ్రతాలు

జనగామ టౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా కార్తీక శోభతో అన్ని దేవాలయాలలో దీపాల వెలుగులు, భక్తుల ప్రత్యేకపూజలు, అభిషేకాలతో సందడి నెలకొన్నాయి. హరిహరులిద్దరికి కార్తీకపౌర్ణమి అతనయంత ప్రీతికరమైనందున ఈరోజున దీపదానం చేస్తే సకల పాపాలు తొలగి మోక్షం కలుగుతుందని చెబుతారు. దీనివల్ల సమస్త జ్ఞానం కలుగుతుందని, సకల సంపదలు సిద్దిస్తాయని ప్రతీతి. కార్తీకమాసంలో చేసే దీపదానం వలన స్వర్గప్రాప్తి కలుగుతుందని, అలాగే కార్తీక పౌర్ణమినాడు చేసే సాలగ్రామదానం, ఉసిరికాయల దానం వల్లకూడా పాపాలు నశిస్తాయని, ఏడాదంతా దీపం పెట్టని పాపం ఈరోజుదీపం పెడితే ఆ పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతారు. గంగా, గోదావరి మొదలైన పుణ్యనదుల్లో కార్తీక దీపాలను వదలడం కూడా కన్నుల పండువగా జరుపుతారు. ఈ కార్తీక పౌర్ణమి వేడుకలను జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో భక్తులు అత్యంత సంతోషకరమైన వాతావరణంలో దీపారాధనలతోపాటు శివకేశవాలయాలలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వ్రతాలు, సాయంత్రంవేళ ఆలయాలు, ఇండ్లల్లో దీపాలంకరణలు చేసి భక్తులు తమ భక్తిచాటుకు న్నారు. శివాలయాలలో భక్తుల అభిషేకాలతో కిక్కిరిసి పోయాయి. ఈసందర్భంగా ప్రతీ ఇంటింటా భక్తులు తులసిమాతను ఈరోజు ప్రత్యకంగా పూజచేస్తారు. ఉసిరికొమ్మను తులసిచెట్టు మొదట్లో పెట్టి కళ్యాణం నిర్వహించిన అనంతరం దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వద్దగల శ్రీరామలింగేశ్వ రాలయం, చెన్నకేశవస్వామి ఆలయం, చీటకోడూ రులోని శివాలయంతో పాటు బచ్చన్న పేటలోని సిద్దేశ్వరాలయంలో డీసీపీ బి.రాజమహేం ద్రనాయక్‌తోపాటు స్థానిక ఎస్ఐ హమీద్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## శ్రమదానంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ

భీమదేవరపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త:

ఏకే వి ఆర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో శ్రమ దానం చేశారు. బుధవారం రోజున కళాశాల పాల్ భూపతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిదీ వీరభద్ర స్వామి ఆలయం చుట్టూ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేందుకు శ్రమదానం చేశారు. అనంతరం చంటయ్యపల్లి,ముస్తాపూర్ గ్రామాల్లో 150 వాలంటరీలు గ్రామాల్లో ఉన్న దారులను శుభ్రం చేసి గ్రామ ప్రజల అభినందనలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఓదెలు ,భారతి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత ముగ్దంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి బుధవారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మాదాసి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వారు మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపెల్లి బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరాస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అలవాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్, శంకేషి రంజిత్, మాదాసి పాల్సన్, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా వరంగల్ ఎంపీ, కార్పొరేటర్ల,ప్రచారం

నవంబర్ 5 కాజీపేట మండల్(ప్రభాతవార్త)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని. రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జి డబ్ల్యూ ఎం సి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ రహమత్ నగర్ బోరబండ లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వరంగల్ ఎంపీ కడియం.కావ్య ఈ యొక్క కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలితోపాటు 62 ఐదవ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ పోతుల శ్రీమాన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ గుంటి స్వప్న నసీం జః రహమతులిసా మేరీ వరంగల్ ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేే ఇద్దరిపై కేసు నమోదు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వట్టిమల్ల మూలవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అయన వివరాల ప్రకారం..కమ్మరిపేట గ్రామానికి చెందిన మాలోతు రామిరెడ్డి బుధవారం తెల్లవారుజామున వట్టిమల్ల గ్రామ శివారులో ఉన్న మూలవాగు నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను మాలోతు శీలకు చెందిన ట్రాక్టరులో అక్రమంగా గొల్లపల్లి గ్రామానికి తరలిస్తుడగా పట్టుకున్నామన్నారు. ఏఎస్ఐ లక్ష్మణ్ ఫిర్యాదుతో మాలోతు రామిరెడ్డి, మాలోతు శీల లపై కేసు నమోదు చేశామన్నారు.ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఉరేసుకొని వృద్ధుడు బలవన్మరణం

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



ఇంటిలోని మరుగుదొడ్డిలో వృద్ధుడు ఉరివేసుకుని బలవన్మరణం చెందిన ఘటన మామిడిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి తపదిన విడతపల్లి రాజయ్య (86) అనే వృద్ధుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈక్రమంలో తన అవస్థలు భరించలేక తీవ్ర మనోవేదనకు చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో మరుగుదొడ్డిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య పోచవ్వ, కుమారులు శ్రీనివాస్, కనుకయ్య, నర్సయ్య, బేవయ్య, శంకర్, పర్మయ్య ఉన్నారు. మృతుడి కుమారుడు కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:



పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సిద్దుల గుట్టలో కార్తీక పౌర్ణమి పూజలు

బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :

కార్తీక మాసం కార్తీక పౌర్ణమి బుధవారం శివుడికి పూజలు చేస్తే కోటి జన్మల పుణ్యంవస్తుందని పవిత్రమైనదిగా భావిస్తారు. కార్తీక మాసం హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైనమాసం. ధ్యానానికి, అర్చనలకు, అభిషేక పూజలకు, పౌర్ణిమ అత్యంత ప్రధాన మైనదని, కార్తీకమాసం అంతా వ్రతాన్ని పాటించడం చాలా శ్రేష్టంగా అలా పాటించలేని వాళ్ల కనీసం ఐదు రోజులు పాటించాలని పూజారులు తెలిపారు. కార్తీక శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు నియమబద్ధంగా ఉండటం, ఏకాదశి ఉపవాసంచేసి ద్వాదశి పారాయణం చేసి త్రయోదశి చతుర్దశిలలో దేవతార్చనలు చేసుకుంటూ పౌర్ణమినాడు ప్రత్యేకంగా ఉపవాసాది నియమాలతో వారి వారి శారీరక శక్తిని అనుసరించి ఉపవాసం ఆహార నియమాలు పాటిస్తూ భక్త జంటలు నోములు వ్రతాలను చేస్తే లేదా జపతాపము ఆరాధన చేయాలని పండితులు చెబుతున్నారు. కార్తీక పూర్ణిమ ధ్యానానికి విశేషమైనదని, శివవిష్ణు శక్తి ప్రాధాన్యతలు మూడు కలిగినటువంటి మహా పూర్ణిమ కార్తీక పౌర్ణమి అని, కార్తీక పౌర్ణమి నాడు ఉపవాసంచేసి రాత్రి జాగరణచేసి నృత్య గీత వాద్యతో నారాయణ సేవిస్తే వేయిగోవుల దానంచేసిన ఫలితం కలుగుతుందని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి.

# దేదీప్యమానం కోట గుళ్ళ దీపోత్సవం..

**శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం**

**ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ..**

**స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం..**

**ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

**పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మహిళల సహకారంతో దీపోత్సవ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది.

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు.**

గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



ఏఐటియుసి 106వ దినోత్సవ వేడుకలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కార్మికుల సమక్షంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని ఎర్రజెండా ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1920 సంవత్సరంలో బ్రిటిష్ దోపిడి పరిపాలనలో నలిగిపోతున్న భారతీయుల కోసం రక్తాలు దారపోస్తూ బొంబాయి నగరంలో ఎదురు పోరాటంలో ప్రతి అడుగు ముందు వేస్తూ లాల రఘుపతిరాయ్ నెహ్రూ లాంటి ఎందరో మహనీయుల కృషి ఫలితంగా అవతరించింది ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటియుసి) సంఘం అని వివరిస్తూ కార్మికుల ప్రతి సమస్యకు తీర్పుగా ఉంటా అని అన్నారు. హమాలి కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని పిలుపునిస్తూ కార్మికుడికి కనీస వేతనం కల్పిస్తూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నెలకు 12 వేల రూపాయలు ఇచ్చి కార్మికుడి శ్రమకు తగ్గ వేతనం చెల్లిస్తూ సంక్షేమ పథకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్, సిహెచ్ పాణి బిక్షపతి, గొర్రె కుమారస్వామి, జనార్ధన్, జి రమేష్, పి.కట్టయ్య పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**-భక్తులను అలరించిన ఆకాషదీపం**

**-శివనామస్మరణతో మార్మోగిన మండల కేంద్రం**

నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో కార్తీకపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీపార్వతి సమేత రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజామునుండే భక్తులు పోటెత్తారు. ముందుగా దేవాలయ పూజారి పెందోట మురళిమోహనాచారి, రాజరాజేశ్వర భగవానుడితో పాటు సకల దేవతలకు ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు పూజలు నిర్వహించారు. భక్తులు యదాకొలది స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేయడంతో పాటు కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. 365 వత్తులను ప్రమిదలో అంటించి తమకున్న కష్టాలు, బాధలు, తొలగిపోవాలని శివనామస్మరణ చేసి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉసిరిచెట్టు క్రింద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో కార్తీకపౌర్ణమి వేడుకలు మండల కేంద్రంలో అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ఆకాషదీపోత్సవ కార్యక్రమం దేవాలయ ధర్మకర్త తాటిపెల్లి రవీందర్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులను ఆకర్షించింది. ఆకాషదీపాన్ని తిలకరించిన భక్తులు ఓంనమ:శివాయ అంటూ భజనలు చేస్తూ కేరింతలు కొట్టారు. దేవాలయ పూజారి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గందెశ్రీనివాస్‌గుప్తా దంపతులు, సభ్యులు పురం భద్రినాద్, మార్తమార్కండేయ, పాండవుల రాంబాబు, ముత్యాల కుమారస్వామి, ఉడుత వీరన్న, మిగతా కమిటీ సభ్యులు, స్థానిక భక్తులే కాక మండలంలో పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త అర్చకులు కొండ కృష్ణస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక మండలంలోని పలు గ్రామాల భక్తులు సత్యనారాయణస్వామి వ్రతవాదుకల్లో పాల్గొని సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ప్రసాద వితరణ చేపట్టారు. దీంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడి శ్రీరామనామస్మరణతో మార్మోగింది.

## మధుమిత ఆత్మహత్యపై వివరాల సేకరణ

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కావటి మధుమిత ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ కన్వీనర్ మచ్చిక రాజు వివరాలు బుధవారం సేకరించారు. లక్ష్మీపురంకు చెందిన కావటి మల్లయ్య బొందమ్మల కూతురు మధుమితను అదేగ్రామానికి చెందిన ముద్దం రాజు ప్రేమిస్తున్నాను అని వేదింపులకు గురిచేయడంతో తీవ్ర ఆందోళనకు గురైన మధుమిత గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సంఘటనపై మృతురాలి అక్క కావ్య మానవ హక్కుల సంఘానికి వివరాలు అందజేసినట్లు రాజుగౌడ్ తెలిపారు.



## ఉప్పరపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన గ్రామాల్లో అభి వృద్ధి కుంటు పడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్‌యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, కంది నారాయణ రెడ్డి, యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, కాసాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమి వేడుకలు మండలంలో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఉదయం నుండే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రిపూట ఇళ్లముందు దీపాలు వెలిగించి భగవంతున్ని వేడుకున్నారు. ముఖ్యంగా దీపారాధన చేయడంతో కుటుంబ సభ్యులు, పిల్లాపాపలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. కాగా చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయానికి భక్తుల తాకిడి కొనసాగింది. రాత్రి వరకు వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన చేసి శివనామస్మరణ నిర్వహించారు.



## షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త :**

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడ తూరాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐకేపీ కేంద్రాల్లో రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండ కొనుగోలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని హెచ్చరించారు.జిల్లాలో వ్యవసాయానికి అనుకూలించని వాతావరం తో అన్నమో రామచంద్ర అనే పరిస్థితిలో రైతులు ఉన్నారనిఒకవైపు ఐకెపి కొనుగోలు కేంద్రాలలో నిలిచిపోయిన ధాన్యం సేకరణ, మరోవైపు మొలకెత్తిన ధాన్యంతో మొర పెట్టుకుంటున్న రైతుల గోస ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒక వైపు మ్యాచర్ పేరిట రైతులను ఐకేపీ సెంటర్ ల లోనే పడిగాపులు పడుతుంటే రైతుల బాధలు కానరాని కాంగ్రెస్,బిఆర్ ఎస్ నాయకులు మాత్రం జుబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం లో మునిగిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం,రైతు ఏడ్చిన



రాజ్యం చరిత్రలో బాగుపడలేదని ఇప్పటికైనా స్థానిక మంత్రులు ఎమ్మెల్యే లు కళ్ళు తెరిచి, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచర్ నిబంధన లేకుండా జిల్లాలోని మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తుల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి ,పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు బూర శేఖర్ మిరియాల్ కార్ బాలాజీ, సొల్ల క్రాంతి కుమార్, రేపాక రామచంద్రం, పరమేష్, మొకిలి విజేందర్, కోడె రమేష్, లక్పతి నాయక్, పాల్గొన్నారు




## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వత్తులు వెలిగించారు, దీపారాధన ఉత్సవం చేశారు . శివనగర్ శివాలయం, విశ్వనాథ ఆలయాలలో వేకువ జామున నుండి భక్తులు మహాలింగేశ్వరుడికి జలాభిషేకాలు చేశారు. శివాలయం, సాయిబాబా ఆలయాలలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేశారు. సాయంత్రం ఆలయాలలో భక్తులు దీపాలను వెలిగించారు.

## సామాజిక వేత్త మార్కండేయులుకు ఘనంగా సన్మానం

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**

వేముల మార్కండేయులు ను ఘనంగా సన్మానించారు.పేద ప్రజలకు నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించడానికి కృషి చేస్తూ అంకితభావం తో ప్రజలకు ప్రభుత్వం కు వారధిగా పని చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త వేముల మార్కండేయులు సేవలను గుర్తించి ను బుధవారం నెహ్రూనగర్ హనుమాన్ టెంపుల్ లో చేనేత తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు.. ధ్యావనపెల్లి సత్యనారాయణ కార్తీకపౌర్ణమి పండుగ రోజు శాలువ తో సత్కారం చేసి అభినందించారు. చేనేత కార్మికుల కోసం ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని కోరారు. బ్యాంకు రుణాలు ఇప్పించి చేనేత కార్మికులను ఆదుకోవాలని సత్యనారాయణ కోరారు . చేనేత కార్మికులకు కుటుంబాలకు పిల్లలకు విద్య వైద్య ప్రభుత్వం భరోసా చర్యలు తీసుకోవాలని



పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని ప్రభుత్వం ను కోరారు. అదే విధంగా ఇల్లు లేని నిరుపేద కార్మిక కుటుంబాలకు చేనేత కాలనీ ఏర్పాటు చేసి ప్రభుత్వం అదుకోవాలని చేనేత తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధ్యావనపెల్లి సత్యనారాయణ కోరారు.

## మండల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టి సారించాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు.మండల కేంద్రములోబస్ స్టాండ్ ఆవరణలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని అన్నారు.వెంటనే సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్,బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం,ఏనుగుల లింగన్న,ప్రజా సంఘాల నాయకులు సామ నర్సింహారెడ్డి,రమేష్,తిరుపతి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో కిక్కిరిసిన భక్తులతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**భువనగిరి రూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త**

:కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యోదయానికి ముందే భువనగిరి పట్టణం, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ కేంద్రంలోని పచ్చని కట్ట సోమేశ్వరాలయంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీహరి అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశం, ఆలయ మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్, గురుస్వాములు ప్రభాకర్ పద్మాల, మిత్తింటి భాస్కర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మల అనుచరుడు గుండు పుల్లయ్య మృతి

..సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు గుండు ఉమామహేశ్వర రావుతండ్రి గుండు పుల్లయ్య బుధవారం మృతి చెందారు. ఆర్యవైశ్య ప్రముఖులు గుండు పుల్లయ్య రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితులు రాజకీయంగా తుమ్మలతో సుదీర్ఘకాలం ప్రయాణం చేసిన పుల్లయ్య మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఘనంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త**

ప్రజాతంత్ర యువజన సమైక్య డి.వైఎఫ్.ఐ 46 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా గ్రామంలో డివైఎఫ్ఐ జెండాను గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరు రమేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో భగత్ సింగ్ లాంటి వీరుల ఆశల వారసత్వంతో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య 1980 సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలోని లుథియానాలో డివైఎఫ్ఐ ఆవిర్భవించింది అని, ఖిఅందరికీ విద్య అందరికీ ఉపాధిఖి అనే నినాదంతో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తూ యువతను చైతన్యం చేస్తుందన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరసన పోరాటం చేస్తూ, ఒకవైపు పోరాటాలు చేస్తూనే మరోవైపు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలంటూ కూడా పోరాటాల చేపడుతుందని, ఖిఅవినీతి అంతం డివైఎఫ్ఐ పంతం ఖి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నవీన్, అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలములోఘనంగా కార్తీక శోభ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంతో పాటు వల్లంపట్ల, పెద్దలింగాపూర్,రే పాక,గాలిపల్లి,అనంతగిరి తదితర గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి,వత్తులు వెలిగించారు,దీపారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వల్లంపట్ల విశ్వనాథ ఆలయములో వేకువ జామున నుండి భక్తులు శివయ్యకు అభిషేకాలు చేశారు.అంతే కాకుండా ఇల్లంతకుంట గంగాధర క్షేత్రములో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కూడా ఆలయాలలో భక్తులు దీపాలను వెలగించి మొక్కులు తీర్చుకున్నారు.కోరిన కోర్కెలు తీర్చే శివయ్య కృపాకటాక్షం మాపై ఉండాలని భక్తులు కోరుకున్నారు.

## పాత లింగాల చెరువు కట్ట దెబ్బ తినకుండా చర్యలు వేగవంతం

### 80 మీటర్ల అలుగు తొలగింపు చెరువు అలుగు నీటిని బయటికి విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

**కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట దెబ్బ తినకుండా ఇరిగేషన్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన అన్ని చర్యలను వేగవంతం చేశారు.తుఫాన్ ప్రభావం,అధిక వర్షాలతో చెరువులోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ఉధృ తంగా ప్రవహిస్తుంది.ఈ నేపథ్యంలో అలుగు సమీపంలో చెరువు కట్ట కృం గింది.దీంతో రైతులు, గ్రామస్తులు ఆందో ళనకు లోనయ్యారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,రైతులు చెరువు కట్ట వరద నీటి తాకిడితో తెగిపోయే ప్రమాదం ఉందని ఇరిగేషన్ అధికారు లు,మండల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.దీంతో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్,ఎస్ఐ పి.సతీష్, ఇరిగేషన్ ఈఈ కృష్ణ, ఎస్సీఈ శ్రీనివాస్ రెడ్డి,డి ఈ భూక్య శంకర్, ఏ ఈఈ శ్యామ్ చెరువును సందర్శించి కృంగిపోయిన కట్టను పరిశీలించారు.కట్ట దెబ్బ తినకుండా రైతులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టారు.జెసిబిని వినియోగించి 80 మీటర్లు పొడవునా అలుగును తొలగించి అలుగు నీటిని బయటికి విడుదల చేశారు.ముందు జాగ్రత్త చర్యగా పోలీస్, రెవిన్యూ,ఐబి అధికారులు చెరువు కట్టపై రాకపోకలను నిలిపివేశారు. రోడ్డును మూసివేశారు.





# ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలి





## వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు
## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియోజవర్గానికి చెందిన 4 గురికి 10లక్షల 25వేల రూపాయల ఎల్ ఓ సి ప్రోసీడింగ్స్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం అందజేశారు.జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన వల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీ తో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 2లక్షల 75 వేల ఎల్ఓసి ని అందజేశారు, రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి నీ ,జగిత్యాల పట్టణ జెండా మైపేహల కి చెందిన యండి మజీద్ కూతురు మజాబాతంకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేలు,జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ కి చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా ,ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది పెద్ద సిలిండర్, ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్ కు అనుసంధానం చేశామని, నిరంతరం నియోజవర్గ అభివృద్ధి కి కృషి చేస్తామని, త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని , రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ గార్ల వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా ఆహ్వానించి భూమి పూజ చేస్తానని తెలిపారు.చాలా ఖర్చు తో కూడిన పలు వ్యాధులతో పాటు,అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాల కు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు., ఒక డాక్టర్ గా నన్ను గెలిపించిన జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు అందజేశామని తెలిపారు., గత 2023 కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఆయన్ను కలవగా కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ తోట మల్లికార్జున్,ఖాజిం అలీ,సయ్యద్ గౌస్,మల్లేష్, రవి,సత్తిరెడ్డి,రామకృష్ణ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గుట్ట రాజేశుని సన్నిధిలో టౌన్ సిఐ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో బుధవారం జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా గుట్టపై కొలువైన శివుడికి సిఐ కరుణాకర్ అభిషేకం చేసి మొ క్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్ గోత్ర నామాధులతో సీఐ కరుణా కర్ పేరిట అర్చన చేసి ఆశీర్వధిం చారు.ఆలయం పక్షాన సీఐ ని పూజారి గుంటీ జగదీశ్వర్ సన్మానించారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ,ఏకాగ్రత,ఆరోగ్యం
### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మార్షల్ ఆర్ట్స్ తో ఆత్మ రక్షణ,ఏకాగ్రత,ఆరోగ్యం పెంపొందుతాయి యని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న సెకండ్ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోస్టర్ ను జగిత్యాలలో పావని కంటి ఆసు పత్రి వద్ద పోస్టర్ ను ఆవిష్కరించారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల కరాటే ఛైర్మన్ యం లింగయ్య ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్ కో ఆర్గనైజర్ గంగాధర్ ఆకాష్ మహోదయ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గెంటేసిన కొడుకులు
### ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
జిల్లా కేంద్రానికి చెందిన కంచెటి నారాయణ, నర్సమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి కొడుకులు మంగళవారం సాయంత్రం ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధులు సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి బుధవారం ఉదయమే నారాయణ, నర్సమ్మ ల కొడుకులను, కోడళ్లను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు స్పందించి ఆ వృద్ధ తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి, సమ్మతి పత్రం అసోసియేషన్ కు రాసిచ్చి వారిని ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వ నాతం, వెల్ముల ప్రకాష్ రావు, పి.సీ. హన్మంత్ రెడ్డి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల బోనస్ విడుదల చేయాలి

రాయికల్ ప్రభాతవార్త:



పోయిన రబీ సీజన్ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వానికి రైతులు అమ్మిన సన్న వడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలని రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి కోరారు. సన్న వడ్లు దిగుబడి రాదు అనితెలిసి 500 బోనస్ దృష్టిలో పెట్టుకొని వేసంగిలో సాగు చేసిన రైతులకు ఇప్పటి వరకు అందలేదు. తుఫాన్ ద్వారా పొలాలు నీట మునిగి రంగు మారిన దాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేసేవిధంగా ఉండాలని కోరారు. ఈ ఖరీఫ్ లో సన్నవడ్లు సాగు చేసిన రైతులకు కొనుగోలు కేంద్రాలను మూడు నాలుగు గ్రామాలకు ఒకటి చొప్పున అందుబాటులో ఉండే విధంగా సెంటర్లను కేటాయించాలి.

## గురునానక్ జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త
భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురునానక్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, సిక్కు సోదరులకు శుభాకాంక్షలు. వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమని అన్నారు. గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ, మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు. శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం, ఆత్మగౌరవంతో జీవించాలనే చింతనను ప్రపంచానికి చాటి చెప్పారని సీఎం కొనియాడారు. గురునానక్ జీవితం, ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి



సింగం గంగాధర్,సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్ నారేందులా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్ వేముల దేవ రాజం గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ తునికి అంజన్న చిలుక రాజన్న బా శెట్టి ప్రభాకర్ ఎడమల వెంకటరెడ్డి సిరిపురం గంగారం గణపతి నరేందర్ రాజు ఆర్ఎస్ఎస్ వీరన్న చిలుక సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పూజలు
### జీవన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం.. స్వామి వారికి ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
కార్తీక్ పౌర్ణమిని పురస్కరించుకొని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు సేకరించిన విరాళాలతో తయారు చేసిన 5 ఆభర ణాలు స్వామి కిరీటం, దనుస్సు, ఖడ్గం, సీతమ్మ వారికి హారం మేళ తా ళాల మధ్య మంగళ హారతులతో, జై శ్రీరామ్ అంటూ భక్తి పారవశ్యంతో నినా దాలు చేస్తూ,స్వామి వారికి సమర్పించారు.అనంతరం ఆలయంలో ప్ర త్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అంద జేసి, ఆశీర్వచనాలు అందజేశారు.



## సాఫ్ట్ బాల్ ప్రారంభ కార్యక్రమానికి
## రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 202526 ప్రారంభ కార్యక్రమానికి నవంబర్ 7వ తేదీ నుండి 9వరకు గీతా విద్యాలయం మైదానం లో జరిగే పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చన్ను వెంకటేష్,యూత్ నాయకులు యం ఏ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

## హర హర మహాదేవ.......

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండల కేంద్రం లోని మన్నెంపల్లి శివాలయం,ఎల్ యం





డీ కాలనీలో గల శ్రీమృత్యుంజయ దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా మండల పరిధిలో అన్ని గ్రామాల నుండి మహిళాలు ఉదయం నుండి భారీగా తరలి రావటం తో ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారు మ్రోగింది. కార్తీక దీపాలు వెలిగించి నైవేద్యం సమర్పించి, కోరినకోరికలు తీర్చాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నవీన్ యాదవ్



గెలుపు కోసం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్,మేడి అంజయ్య, పొట్ట శ్రీనివాస్, మధు, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా హైదరాబాద్ సెక్రటేరియట్ లో బుధవారం నూతన బాధ్యతలు చేపట్టిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు.



## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

### మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

మానకొండూర్, ప్రభాతవార్త :

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మానకొండూరు మాజీ



ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పిలుపుమేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ యూసఫ్ గూడా డివిజన్ కృష్ణా నగర్ లో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.

## రోడ్డు పనులు ప్రారంభించాలని రాస్తారోకో

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవా

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో గతంలో శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తాళ్లపూస పెల్లి ఎరుకల బజార్ నుండి వావిలాలకు, తాళ్ల పూస పెల్లి గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ కాలనీ వయ పెద్ద చెరువు కట్ట నుండి కొత్తూరు రోడ్డు కు రూ.5 కోట్ల నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు అయినా పనులలో పురోగతి లేదని, ఎరుకల బజార్ నుండి వావిలాలకు కంకర పోసి వదిలేసారని, రైతులు పశువులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, అంబేద్కర్ నగర్ నుండి కొత్తూరు రోడ్డుకు పోయే పాత దారి వర్షానికి పెద్ద చెరువు కట్ట కింద కొట్టుకుపోయిందని, రైతుల వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్, తులసి మొగ్గ శేఖర్,తులసి మొగ్గ వెంకన్న,జాన్పాటి జ్యోతి,మయ్య మహేందర్,మల్లెల సుగుణమ్మ,మేకల భద్రమ్మ,నాగుల వెంకన్న, బత్తుల చిన వెంకటయ్య,పొన్నాల ఉపేందర్, బుద్ధారపు నాగన్న, భద్రయ్య పాల్గొన్నారు.

## స్వామికి రూ.18వేలవైన వెండి పాత్రను బహుకరణ

నర్సింహులపేట,నవంబర్05 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన కోడి కవిత కృష్ణ దంపతులు స్వామి వారికి రూ.18 వేల విలువగల వెండి పాత్రను బహుకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మకు అందజేశారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.భక్తులు కోరిన కోరికలు శ్రీ రాజరాజేశ్వర స్వామి నెరవేరుస్తారని దేవేంద్ర శర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు చౌడారపు శ్రీనివాస్, కొండ్రెడ్డి కాంతి రెడ్డి,కొండబత్తిని రవికుమార్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ లు బొల్లం రమేష్ బాబు,మంచినీళ్ల లక్షీ మ్నారాయణ రెడ్డి ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శోభ

నర్సింహులపేట,నవంబర్05 ప్రభాతవార్త

పరమ శివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జామునే నుంచే కార్తీక శోభ సంతరించుకుంది.భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది.భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపారాధన చేసి,వత్తులను వెలిగించారు.అనంతరం గ్రామానికి చెందిన గండి సతీష్ కుమార్తె భక్తులకు ఉచితంగా ప్రసాద వితరణ చేశారు.స్వామి వారి సేవా కార్యక్రమంలో చౌడవరపు శ్రీనివాస్,కొండబత్తిని రవికుమార్,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి,బత్తిని సంతోష్,బొల్లం రమేష్ బాబు,మంచినీళ్ళ లక్ష్మినారాయణ,బద్రమ్మ,సుజాత తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ విద్యార్థులు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని,ఈ క్రీడలో పాల్గొనడానికి చాలామంది ఉత్సాహం చూపుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారుబుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని




రంగాలలో చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. వనరులను సమకూర్చి వారిని విజేతలుగా తీర్చిదిద్దడంలో అగ్రగామి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు చెప్పారు.పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికోడూరులో ఎస్జిఎఫ్ వారు నిర్వహించినటువంటి అండర్ 17 బాలుర ఆర్చరీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కూన మాణిక్కేశ్వర్ అత్యుత్తమ ప్రతిభతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. జాతీయస్థాయిలోను విజయ డంకా మ్రోగించి కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షి స్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాశక్తి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.సత్యనారాయణ స్వామి వ్రతాలకు మహాశక్తి దేవాలయం ఒక తెలంగాణ అన్నవరంగా మారింది.దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీరమా సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల, సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని పేర్కొన్నారు.భక్తుల విశ్వాసానికి అనుగుణంగా మహాశక్తి దేవాలయంలో పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు..



# ఎల్లన్న డప్పు.. మూగబోయింది..

## ఆ ఊరు కన్నీంటి పర్యాంతమయ్యింది..



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఇన్నోళ్లేవరో.. ఇననోళ్లవరో.. మన ఊరు సావడికాడికి రేపు భూముల నిజానిర్ధారణ కోసం జిల్లా నుంచి పెద్ద సార్లు వస్తుర్రు హహో.. అంటూ ఇంటిపేరు వంతుడుపుల ఐలయ్య అయిన డప్పు ఎల్లయ్యగా 50 సంవత్సరాల పాటు ఆ ఊరిలో ప్రభుత్వం తరుపున రేషన్ బియ్యం, కిరోసిన్, చెక్కర వచ్చిన రెవెన్యూ అదికారులు, తహసిల్ పన్నులు వసూలు చేయడానికి వచ్చిన, కరెంట్ బిల్లు కోసం విద్యుత్ సిబ్బంది వచ్చిన, గ్రామంలో ఆరోగ్య శిభిరం జరిగిన అందరికి సాయంత్రం పూట రెండు మూడు గంటల పాటు డప్పు మోగిస్తూ ఊరి ప్రజలకు సమాచారం అందించే డప్పు ఎల్లయ్య (85) బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో చోటు చేసుకోవడంతో ఆ ఊరిలోని సబ్బండ వర్గాల ప్రజలు కన్నీంటి పర్యాంతం కాగా, ఎల్లన్న డప్పు మూగబోయింది. కార్తక పౌర్ణమి పర్వదినాన గ్రామంలో డప్పు ఎల్లన్న ఇక లేడు అన్న వార్త గ్రామంలో దావనంగా వ్యాపించింది. ఎల్లయ్య మృతికి వందలాది గ్రామస్తులు ఆయన ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూల చల్లి నివాళులు అర్పించారు. ఆ గ్రామానికి గతంలో గ్రామ సర్పంచులుగా పనిచేసిన పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిన్నక్క విజయరెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్‌లు వారి ప్రగాఢ సంతాపం తెలుపగా, హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి మొలుగూరి సరోజన ప్రభాకర్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డిలు ఎల్లన్న మృతికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. సమాజంలో సమాచార వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో సామాజిక మాద్యమాల ద్వారానే క్షణకాలంలో సమాచారం ఖండంతారాలు దాటి పోతుంది. మృతునికి భార్య మధునమ్మ, ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. 50ఏళ్లుగా డప్పు ఎల్లయ్య లాంటి సమాచార వ్యవస్థ రేపు రానున్న తరానికి డప్పు చప్పుడు శాశ్వతంగా ముగిపోయినట్లేనని గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.

# మనస్సున్న మీరు.. సూపర్ పోలీసులు అన్న..

## రైతుకు అండగా నిలిచిన జమ్మికుంట పోలీసులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో ఎక్కడ చూసిన రాజకీయ పార్టీల నోటి నుండి అన్ని వర్గాల పౌరుల నుండి జై జవాన్.. జై కిసాన్ అన్న గొప్ప పదాలు ఉచ్చరిస్తూ ఉంటారు. అవి ఎక్కువ శాతం లిప్ సంపతీకే పరిమతమై పోతున్నాయి. ఇక్కడ అలా కాదు సుమా.. జమ్మికుంట పోలీసులు మనసున్న సూపర్ పోలీసులు అనిపించుకున్నారు.. వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తనకు అంతంత మాత్రంగా పండిన వరిధాన్యాన్ని ట్రాకర్‌లో బస్తాలో నింపుకుని బుధవారం 10 గంటల సమయంలో జమ్మికుంటకు వస్తున్న తరుణంలో ట్రాక్టర్ అదుపుతప్పి పట్టణంలోని ప్లైఓవర్ బ్రిడ్జిపై బస్తాలు పడిపోయి వరిధాన్యం చెల్లచెదురైపోయింది. ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యం ట్రాక్టర్ ప్రమాదం వల్ల నేలపాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఆ రైతుకు జరిగిన సంఘటనలో అటుగా వెళ్తున్న సిఐ రామకృష్ణ, ఎస్సై సతీష్‌లు సిబ్బంది చూసి తక్షణమే స్పందించారు. కాకీ బట్టలు వేసుకున్న కర్కషం గల పోలీసులమే కానీ, బురద నుండి బుక్కెడు బువ్వ తీసి సమాజానికి పెట్టే రైతన్న బ్రిడ్జిపై ఉన్న సన్నివేశం పోలీసుల గుండెను కదలించింది. ఆ వెంటనే ఎస్సై సతీష్, మరో పోలీస్ రైతుతో కలిసి నేలపాలనై వరిధాన్యాన్ని అరగంటపాటు శ్రమించి తిరిగి బస్తాల్లో నింపి మరో ఆటో ట్రాలీ తీసుకువచ్చి స్వయంగా పోలీసులే వ్యాన్‌లో బస్తాలు నింపిన సంఘటన జమ్మికుంట పట్టణంలో ప్రజల చేత మీరు సూపర్ పోలీసులు అన్న.. నిజమైన మానవత్వం మీలో ఉందన్న.. రైతులకు అండగా నిలిచిన పోలీసులను పట్టణ ప్రజలను శభాష్ పోలీస్ అంటూ వెయ్యినోర్ల పొగుడుతున్నారు.





# వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:


కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో, పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆచరించుకున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును నోముకుంటే ఎంతో మంచిదే అని భావన హిందువులలో కలదు. ఈ నేపథ్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను దేవాలయ ప్రాంగణంలో పలు జంటలు వేద పండితులు సూచించిన విధంగా సాంప్రదాయబద్ధంగా వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు సత్యనారాయణ వ్రతం యొక్క ప్రాశస్త్యాన్ని, జరుపుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, లాభాలను సోదాహరణంగా వివరించారు. సత్యనారాయణ వ్రతం అనంతరం మహిళలు, వేద పండితులు మంగళహారతులు ఆలపించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతాలను ఆచరించి వారు తమ కోర్కెలను స్వామికి విన్నవించి నెరవేరాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. సత్యనారాయణ వ్రతం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

పవిత్ర కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఆయా గ్రామాల్లో గల వాగులు, వంకలలో స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ఆయా దేవాలయాలతో పాటు గృహాల్లో దీపాలను వెలిగించి మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గ్రామాల్లో వెలుగుల సందడితో విరజిల్లాయి.



హుజూరాబాద్ వార్త

# రాష్ట్ర వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయుడు రాజనర్సు ఇక లేడు..

## పలువురి సంతాపం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మద్దురి రాజనర్సు (65) బుధవారం రాత్రి



గుండెపోటుతో ఆకస్మికంగా హైద్రాబాద్ ఆసుపత్రిలో మృతి చెందగా, ఆయన పార్థీవదేహాన్ని కుటుంబీకులు జమ్మికుంటకు తీసుకువచ్చారు. మద్దూరి ఇక లేడన్న విషయం జమ్మికుంట పట్టణంలో, పరిసర ప్రాంతంలో దావనంలా వ్యాపించడంతో వందలాది మంది ఆయన వద్ద విద్య నేర్చుకున్న శిక్షులు, తోటి వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అశేశంగా తరలివచ్చి ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. రాజనర్సు కూనారం, మంగపేట, వీణవంక మండలం, వీణవంక బేతిగల్‌తో పాటు అనేక పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా 35 సంవత్సరాల పాటు విద్యార్థి లోకానికి సేవలందించారు. ప్రత్యేకంగా రాజనర్సు వద్ద క్రీడల్లో శిక్షణ పొందిన వందలాది మంది విద్యార్థులు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్‌లో అనేక పథకాలు గెలుచుకున్నారు. వందలాది మంది విద్యార్థులు పోలీస్ శాఖలో హోంగార్డుల నుండి సబ్ ఇన్స్‌స్పెక్టర్ వరకు ఉద్యోగాలు పొందారు. ఇటు కరీంనగర్ జిల్లాలోను తెలంగాణ రాష్ట్రంలో వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. ఆయన మృతి క్రీడా లోకానికి తీరని లోటు అని పలువురు ఉపాధ్యాయులు అబివర్ణించారు. రాజనర్సు మృతి పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హుజురాబాద్ పార్లమెంట్ సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు రాజనర్సు మృతికి వారి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన అంతిమ యాత్రలో వందలాది మంది ఉపాధ్యాయ లోకంతోపాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలకు చెందిన వారు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కార్తీక మాసంలో పౌర్ణమి రోజున వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం హుజురాబాద్ ప్రాంతంలోని భక్తులు పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక పౌర్ణమి పండుగ రోజు జరుపుకునే పూజల కోసం మార్కెట్ లో ప్రజలు ఉసిరి కొమ్మ, ప్రమిదలు, పూలు, పండ్లు కొనుగోలు చేశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని ప్రత్యేకంగా అలంకరించిన తులసి కోట వద్ద రాధాకృష్ణుల విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి కొమ్మలను ఉంచి ప్రార్థించారు. కృష్ణునికి ఇష్టమైన తులసి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తే భగవంతుడు తమ కోరిన కోర్కెలు తీర్చుతాడని నమ్మకం ప్రజల్లో ఉంది. తులసి కోట వద్ద పూజల అనంతరం మంగళహారతులు ఇచ్చి వత్తులను కాల్చారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి టపాకాయలు కాల్చారు. దేవాలయాలకు వెళ్లి తమ కుటుంబాలను చక్కగా చూడాలని పూజలు నిర్వహించారు. దేవాలయాల వద్ద భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు, వాకర్స్ కోసం అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరులు చేయడం పట్ల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్, కళాశాలలో హైమాస్ట్ క్రలెట్స్, టాయిలెట్స్, డ్రెనేజీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కోటి రూపాయలను మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కొంకటి శ్రీనివాస్,



కృష్ణారెడ్డి, కుమార్, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు తదితరులున్నారు.

## పెద్దపల్లి ప్రజలపై దీవెనలుండాలి స్వామివారిని వేడుకున్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వేడుకున్నారు. పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం జరిగింది. ఈ కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి మొక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ దాసరి మనోహర్ రెడ్డిని సన్మానించింది. ఆయన వెంట మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య తదితరులున్నారు.

## జూబ్లీహిల్స్‌లో మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రచారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జూబ్లిహిల్స్ ఎన్నికలు సమీపిస్తుండటంతో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విస్తృత ప్రచారం చేపట్టారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్ పేట్ డివిజన్ టోలిచౌక్, సూర్య నగర్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ చెర్మన్ రఘువీర్ సింగ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ది సాధ్యమని, మోసపోయి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇబ్బందులు ఎదుర్కొంటారని, బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.

## సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ గని మేనేజర్‌ను కోరారు. బుధవారం ఆయన మేనేజర్‌ను కలిసి సమస్యలపై చర్చించారు. గనిలోని పని స్థలాల్లో గాలి సరఫరా మెరుగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు పని ముట్లు పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పని చేసే స్థలాలకు వెళ్ళేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెర్ కారుల సంఖ్య పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు ఎం.చక్రపాణి తదితరులున్నారు.

## 6 గురు ఎంబిఎ విద్యార్థులకు బంగారు పతకాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని యూనివర్సిటీ పిజి కళాశాల ఎంబిఎ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినందుకు బంగారు పతకాలకు ఎంపికయ్యారు. బంగారు పతకాలకు ఎంపికైన వారిలో దూడెం తరుణకు (రెండు బంగారు పతకాలు), మునిగంటి మోనిక, దేవులపల్లి ఉషశ్రీ, పున్నం కల్యాణికి (రెండు బంగారు పతకాలు) కుందూరి కల్యాణి, చిట్టవేణి సాగరికకు (రెండు బంగారు పతకాలు) ఉన్నారు. ఆరుగురు విద్యార్థులు మొత్తం 9 బంగారు పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ డాక్టర్ ఈ.మనోహర్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, సావిత్రి, అజీజ్, సల్మా, సుల్తానా, డాక్టర్ సుధా, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, రమ్యశ్రీ, రవీందర్ అభినందించారు. ఈ నెల 7న శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించే ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలలో ఈ బంగారు పతకాలను అందుకోనున్నారు.

## రహదారికి మరమ్మత్తులు చేయించాలని జిఎంకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఫైవింక్లయిన్ ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని యువ నాయకుడు కటుకు ప్రవీణ్ కోరారు. బుధవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌ను కలిసి ఆయన సమస్యను వివరించి, వినతి అందజేశారు. ఫైవింక్లయిన్ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి వర్షం పడుతున్నప్పుడు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని,



అంతేగాకుండా ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవి హర్ష, సుశాంత్, ఆదిత్య, అంజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## అక్టోబర్ నెలలో షీ టీమ్స్‌కు 69 ఫిర్యాదులు

### రామగుండం సిపి అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



అక్టోబర్ నెలలో రామగుండం కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్‌కు మొత్తం 69 ఫిర్యాదులు అందాయని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. కమిషనరేట్‌లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడిరచిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినీలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386కి కాల్ చేసి, లేదా వాట్సాప్ ద్వారా సందేశం పంపించి, డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పని చేస్తున్నట్లు, మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చన్నారు.

## సొంత ఖర్చులతో పోచమ్మ దేవాలయానికి రేకుల ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె స్రవంతి సుధాకర్ దంపతులు సొంత ఖర్చులు రూ.20వేలతో బుధవారం రేకులు ఏర్పాటు చేయించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, మారాపెల్లి నరసింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరి రాజకుమార్, గెల్లు కొమురయ్య, మెండే మల్లయ్య, అగ్గు బుమేష్, గెల్లు చేరాలు, సామల మధునయ్య, సామల కుమార్, ఆకుల రాము, సామల మహేష్, సామల అభి, పిలకని పోచయ్య, గుడికందుల గురువయ్య, పిలకని సతీష్, పూదరి స్వామి, సామల నర్సయ్య, ఉప్పులేటి వరుణ్, సొల్లు పోచయ్య, ఉప్పులేటి శేఖర్, మేస్త్రీలు గెల్లు శ్రీనివాస్, సున్నం కనుకయ్య, కారుపాకుల నరేష్, నగేష్, పంబాల రావుల కుమార్, రాజేష్ తదితరులున్నారు.

## మరణంలోనూ ఇద్దరు అంధులకు కంటి చూపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ సభ్యులు అల్లెంకి సత్యనారాయణ తండ్రి అల్లెంకి భూమయ్య కన్నుమూశారు. బాధలో ఉన్న ఆ కుటుంబం బాధను దిగమింగుకొని మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే ఉద్దేశ్యంతో భూమయ్య నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి టెక్నిషియన్ ప్రదీప్ భూమయ్య నేత్రాలను సేకరించి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన అల్లెంకి శంకరయ్య, అల్లెంకి సత్యనారాయణ, అల్లెంకి వెంకటేశం, అల్లెంకి రాజేందర్‌ను లయన్స్ క్లబ్ వారు అభినందించారు.



# కొండగట్టు అంజన్న ఆలయంలో ఇకపై చార్జీల మోత

!మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఇకపై భక్తులపై అదనపు చార్జీల మోత మోగనుంది, తమ కోరికలు నెరవేరాలని ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు కొండగట్టుకు తరలివస్తారు, అంతేకాకుండా, ప్రతి ఏటా హనుమాన్ జయంతికి దీక్షలు చేపట్టి లక్షలాదిగా స్వాములు అంజన్న చెంతకు వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమించుకొని దర్శించు కుంటారు, జయంతి ఉత్స వాలకు సాధారణ భక్తులు కూడా ఇతర రాష్ట్రాల నుండి కూడా వచ్చి అంజన్నను తమ కోరికలు నెర వేరాలని మొక్కులు మొక్కి చెల్లించుకుంటారు, ఎంతో మహిమాత్మిక శక్తి గల అంజన్న ఆలయానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చిన ఇక్కడ మాత్రం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంటుంది, ఆలయానికి హుండీ ఆదాయాలతోనే సుమారు ఏడాదికి రూ ,20కోట్ల కు పైగానే ఆదాయం కూడా సమకూరుతుంది, అయినప్పటికీ స్వామి వారిపై నమ్మకంతో కొండగట్టుకు భక్తులు తరలి వస్తూనే ఉంటారు, కొండపైన భక్తులకు ఎన్నో ఇక్కట్లు, సమస్యలు , అట్లాగే ఉన్నప్పటికీ ఇప్పుడు శ్రీ స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులపై సేవ చార్జీల మోత ప్రక్రియకు శ్రీకారం చుట్టారు,ఇప్పుడున్న పలు సేవలపై చార్జీలను పెంచడంతో భక్తులపై అదనపు భారం పడనుంది, కొన్ని సేవలపై మరింత అధిక



చార్జీల భారం కూడా పడనుంది, ఆలయంలో ఇప్పుడున్న పలు రకాల ఆర్జిత సేవ రుసుములను పెంచుటకుగాను, గత జూన్ 27న నోటీస్ జారీచేసి, ఎటువంటి ఫిర్యాదులు ఆక్షేపణలు రానందున ఈ ప్రతిపాదనను దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదించి పెరిగిన చార్జీలను అమలు చేసేందుకు సిద్ధమైనట్లు దేవాలయ అధికారులు పేర్కొన్నారు, నూతనంగా ఆర్థిక సేవలపై కొత్తగా అమల్లోకి రానున్న చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి! సుప్రభాత సేవ (ఇద్దరికీ) రూ,1000 (కండువా, కనుములు, 400 గ్రాముల లడ్డు ప్రసాదం తో)అంతరాలయ దర్శనం ఇప్పుడున్న రూ,400 ను రూ, 800 పెంచారు, గండ దీపం రూ,5 ను రూ,10 శాశ్వత అభిషేకం ఇప్పుడు అమలు చేస్తున్న రూ,1116 నుండి రూ,10116 కు పెంచారు, (దీని కాలపరిమితి 10 సంవత్స రాలకు పెంచారు) 11 రోజుల హారతి రూ, 250 నుండి రూ,516 వడమల భోగము; రూ,1116 (5 వడలతో లడ్డు ప్రసాదం) మన్య సూక్త హోమం; రూ,2000 (పూజ సామాగ్రి, కండువా, కనుములు ,లడ్డు ప్రసాదం) శని గ్రహ పీడ నివారణ పూజ: రూ,1000( అమావాస్య రోజు మాత్రమే) (కండువా , కుడుకలు లడ్డు ప్రసాదం)చందనం పూజలు; రూ,800 నుండి రూ 1500 ఆలయ అభివృద్ధి కోసమే చార్జీల పెంపు కొండగట్టు ఆలయ ఈవో !!!శ్రీకాంత్ రావు !!కొండగట్టు లో భక్తుల కు సౌకర్యాలతో పాటు ఆలయ అభివృద్ధి కోసం ఆలయంలో నిర్వహిస్తున్న పలు రకాల ఆర్థిత సేవల చార్జీలను మార్పు చేసినట్లు కొండగట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీకాంత్ రావు అన్నారు, బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెంచిన చార్జీల పై వివరించారు, ఆర్జిత సేవల పెంపుపై నిబంధన ప్రకారమే భక్తుల సూచనలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు పలు ప్రకటనల ద్వారా గడువు కూడా ఇచ్చినప్పటికీ ఎటు వంటి స్పందన రానందున తదుపరి కార్యా చరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఆలయ అభివృద్ధి దృష్ట్యా కొన్ని కీలకమైన నిర్ణయాలలో భాగంగా సవరించిన ఆర్జిత సేవలను అమలు చేయనున్నట్లు, ఇ న్దుకు భక్తులు సహకరించాలని ఈఓ శ్రీకాంత్ రావు కోరారు,

# జ్ఞాన సరస్వతి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

ఘనంగా పల్లకి సేవ దర్శనానికి బారులు తీరిన భక్తులు

పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు దీపోత్స వ వేడుకలు





**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఉదయం నుండి భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు జ్ఞాన సరస్వతి లక్ష్మి పరమేశ్వరి వినాయకుడు పంచముఖ ఆంజనేయస్వామి మానస దేవి లను భక్తులు దర్శనం చేసుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారికి అభిషేకము పాలాభిషేకం అనంతరము పల్లకి సేవ నిర్వహించారు అశేష భక్తులు అమ్మవారి పల్లకి సేవలో పాల్గొని భక్తి ప్రపత్తులతో ఆలయము చుట్టూ ప్రదక్షిణలు చేశారు అనంతరం అనంతరం ఆలయంలో అమ్మవారికి ఉయ్యాల సేవను నిర్వహించారు భక్తి ప్రపర్తలతో వేద పండితుల మంత్రచారణతో అమ్మవారికి ఉయ్యాల సేవ చేశారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అక్షింతలు చల్లి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేయగా భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పలువురు భక్తులు సేవలను అందించారు కార్తీక పౌర్ణమి సందర్భంగా చొప్పదండి పట్టణంలోని అతి పురాతనమైన శివకేశవ ఆలయంలో సాయిబాబా మందిరములో పూజా కార్యక్రమాలను నిర్వహించారు జ్ఞాన సరస్వతి ఆలయంలో అంబుజా సిమెంట్ సౌజన్యంతో దీపోత్స వాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు

## కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షణకు అపూర్వస్పందన

మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం గిరి ప్రదక్షణకు నిర్వహిస్తున్న కార్యక్రమం కు అపూర్వ స్పందన లభిస్తుంది, ప్రతి పౌర్ణమి రోజు నిర్వహిస్తున్న గిరి ప్రదక్షణ లో భాగంగా మల్యాల మండలం తోపాటు కరీంనగర్ ఉమ్మడి హైదరాబాద్ నుండి కూడా భక్తులు వచ్చి గిరి ప్రదక్షణలో పాల్గొనడం విశేషం !, ఈసారి కార్తీకమాసం కావడంతో పాటుగా బుధవారం పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణకు వందలాదిమంది భక్తులు తరలివచ్చారు, ప్రదక్షణకు ముందు హైదరాబాదులోని చిలుకూరి బాలాజీ దేవాలయం పూజారి ప్రవచనాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతోనే భక్తులు గిరి ప్రదక్షిణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగు తుందన్నారు, కొండగట్టు అంజన్న దర్శించు కుంటే తమ సమస్యలు తొలగిపోతామన్న అత్యంత నమ్మకంతోని భక్తులు సుదూర ప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి తరలివస్తున్నారని,పేర్కొన్నారు, అంతేకాకుండా గిరి ప్రదక్ష కార్యక్రమానికి ప్రతి పౌర్ణమి సందర్భంగా అపూర్వ స్పందన లభిస్తుందన్నారు, కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ, వేముల కిషన్ రెడ్డి ,ఉ మ,దివ్య, రాజు, పద్మ ,గంద్ర మల్లారెడ్డి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ ,రమేష్, తిరుపతి పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

## నిరుపేద కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన నిరుపేద వృద్ధుడు ఏలుగు లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి చేయూత వెల్ఫేర్ అసో సియేషన్ సభ్యుల 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తిని ప్రసాదించాలని భగ వంతుడిని ఊరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిట్ట కుమార్, రామడుగు స్వామి, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్ యూత్ సభ్యులు పాత బస్టాండ్ యూత్ క్లబ్ నాయకులు కళ్లెం నవీన్ కుమార్ పాల్గొన్నారు

## 146 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో పలువురు వైద్య చికిత్సల కోసం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కోరగా, ఎమ్మెల్యే ప్రతిపాదనలు మేరకు 146 మంది కి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైనట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బుధవారం లబ్ధిదారులకు మంజూరైన రూ, 37 లక్షల 58 వేల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ తెలిపారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని మల్లేశ్వరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి మేక లక్ష్మణ్ ,లక్ష్మారెడ్డి శనిగరపు తిరుపతి, జంగిల్ హనుమంతు ,నక్క అనిల్, మిలిటరీ శ్రీనివాస్, ముత్యాల నరసింహారెడ్డి, దిండు ప్రవీణ్, మరాటి లక్ష్మీనారాయణ,కణకంట్ల జలంధర్ ,నులుగొండ సురేష్, గుగ్గిల తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి వలీ మహ్మద్ కోరే రెడ్డి పాల్గొన్నారు

## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో పలు ఆలయాల్లో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం, మండల కేంద్రంలోని శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం ల్లో శ్రీ స్వామి వార్లను దర్శించుకుని



ఉసిరి మొక్కలు ఏర్పాటు చేసి దీపాలను వెలిగించారు, అంతేకాకుండా మ్నేడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వరప్రసాద శివ నాగ దేవత ఆలయంలో వ్యవస్థాపకులు ఎదలాపురం భూపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు,

# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి అక్టోబర్ 5 ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చందుర్తి మండలంలో రామన్నపేట అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ గండి వెంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం ఘనంగా జరిగింది, కార్తీక పౌర్ణమిన రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చందుర్తి, రామన్న పేటలతో పాటు పరిసర గ్రామంలో ప్రజలందరూ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే హోమం కార్యక్రమాన్ని కూడా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులకు



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య నాయకులు చిలక పెంటయ్య, బైరగోని రమేష్ ,పోతురాజు నాగేష్, పెగ్గర్ల రమేష్ లింగాల మల్లయ్య, తిరుపతి, అజయ్, గంగాధర్ చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రుద్రంగి లక్ష్మీనరసింహస్వామి జాతరలో చల్మెడ

రుద్రంగి ప్రభాతవార్త :





రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్, సీనియర్ నాయకులు మాడిశెట్టి ఆనందం, జలగం కిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మంచే రాజేశం, చెప్యాల గణేష్, కంటే రెడ్డి, గంగారెడ్డి, నర్సయ్య, నర్సింగ్, మణిదీప్, కొండయ్య, చంద్రయ్య, దేవేందర్, గంగారెడ్డి, గెంటె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలకేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం మంగళవారం సాయంత్రం అంగరంగా వైభవంగా జరిగింది. వేదమంత్రోశ్చరణల నడుమ భక్తుల గోవిందా..గోవిందా నామస్మరణాల మధ్య స్వామివారి కళ్యాణం చూడ ముచ్చటగా జరిగింది,ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం వేదమంత్రల నడుమ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం జరిగింది,బుధవారం రోజున అన్నదానం జాతర కార్యక్రమం నిర్వహించడంతో ఉదయం నుండే ఆలయానికి భక్తులు పోటెత్తారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం జరిపించడం జరుగుతుందని అన్నారు.కళ్యాణ మహోత్సవానికి అలాగే ఆలయ అభివృద్ధి కి సహకరిస్తున్న దాతలకు భక్తులకు గ్రామ ప్రజలకుధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,ఉత్సవ కమిటీ సభ్యులు,గండి అశోక్,ఆర్మూర్ నర్సయ్య,సంద్యాడపు లక్ష్మీనర్సయ్య,దాసరి గంగరాజం,దువ్వక సత్తయ్య,పాల నర్సయ్య,వండుగ గంగాధర్,లంకదాసరి శ్రీనివాస్,తర్రె సుదర్శన్,పల్లి తిరుపతి,నెదురీ సునీల్‌పెసరి శ్రీనివాస్,ఇప్ప మల్లేశం,వరకుసం అచ్చుత్,వడల శంకరయ్య,వడ్లూరి పర్సయ్య,ముచ్చర్ల శేఖర్,ఉప్పులూటి హరీష్ పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి అక్టోబర్ 5 ప్రభాతవార్త



చందుర్తి మండలంలో మల్యాల, చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వ ర్యంలో మంజూరైన సైకిళ్ల ను గురువారం విద్యా ర్థులకు పంపిణంచడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ తెలిపారు. ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాసరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి హాజరవుతున్నట్లు విజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.

## అగ్రహారం హనుమాన్ ఆలయంలో మాత కళ్యాణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీ తులసిమాత కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు ఉదయం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక పూజలు, పుష్పార్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ చేయగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్ , ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ మరియు ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

చందుర్తి అక్టోబర్ 5 ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు మేరకు చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలో 20 మంది నాయకులు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఎర్రగడ్డ ప్రాంతంలో ఇంటింటా తిరుగుతూ నవీన్ యాదవ్ గెలిపించాలనినవీన్ యాదవ్ న్ గెలి పించాలని ఓటర్లను కోరుతున్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్, దూది శ్రీనివాసరెడ్డి, బాణాల రవీం దర్ రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి,ధర్మపురి శ్రీనివాస్, గంట మల్లేశం, లాండె తిరుపతి, రహీం, సత్తయ్య, వట్టిమల్ల రవి, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## వట్టిమల్లలో లక్ష దీపోత్సవం

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:





మండలంలోని వట్టిమల్ల గ్రామంలో శివ సాయి ఆలయంలో బుధ వారం కార్తీక శోభ సం తరించుకుంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపోత్సవం వేడుక ఘ నంగా నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి, తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ వడ్డేపల్లి మల్లేశం,మాజీ చైర్మన్ దర్శనల శంకరయ్య,ఫారెస్ట్ చైర్మెన్ వడ్డేపల్లి మల్లిఖార్జున్,చేపూరి ప్రసాద్,బుర్ర శ్రీనివాస్,జెట్టి దుర్గయ్య, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కార్తిక పౌర్ణమి సందర్భంగా వేములవాడ సాయిబాబా ఆలయంలో సాయి వ్రతం

### దాతలకు సన్మానం, భక్తులకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సాయి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో సాయి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ జగదీశ్వరనంద స్వామి వారి అనుగ్రహ భాషణం జరిగింది. అలాగే దాతలకు ఆలయ చైర్మన్ వరాల దేవయ్య తోపాటు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. సాయి వ్రతం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరాల దేవయ్య సభ్యులు గంప రాజేందర్, కోనమ్మ గారి నాగరాజు, రవీందర్, నరసయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

## మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న

మంథని రూరల్ ప్రభాతవార్త:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగ్నిదని, దీనిని ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రార్రభించుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు సన్న వడ్లు క్వింటాల్



కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మిమొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్శవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రెటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత కనకమ్మ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన బుద్దె కనకమ్మ మరణించగా నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు అభినం దనలు తెలిపిన మాజీ సర్పంచ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో ఎల్వీపి టెక్నీషియన్ గాజుల సతీష్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించి,ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన బుద్దె కనకమ్మ కుమారులు. కోడండ్లు.రాజయ్య రాజక్క. సదానందం అనిత కూతుర్లు అల్లుండ్లు రాజక్క.. రాజయ్య, లింగయ్య.. స్వరూప, రాజు ..భాగ్యలక్ష్మి సహకరించిన బోడకుంటి సదాన్నంద (కోతి) అలాగే మనమలు మనమరాళ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు.రమేష్ ఓదెల మండల అధ్యక్షులు కొండ్ర వేణు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం మల్లేశం మెరుగు సారంగం అల్లం సతీష్ క్యాత వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## కొత్త పుస్తకాలకై రూ.10వేలు వితరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

జన విజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని మాతంగి కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న లైబ్రరీలో కొత్త పుస్తకాల కొనుగోలుకై రూ.10వేలను ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మధ్య ప్రదేశ్ సమాచార శాఖ కమిషనర్ పరికిపండ్ల నరహరి ఫౌండేషన్ సిఇఓ తీగుట్ల రమేష్, ఫౌండేషన్ ఫైనాన్స్ మేనేజర్ కీర్తి నాగార్జున ద్వారా బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, సభ్యులు మాలెం మధు, మర్రి ఐలయ్య, సంకే అశోక్, దేవ వెంకటేశం, నంది నరేష్, కడమండ శ్రీహరి, మొండయ్య, అందుగుల రాజేశం తదితరులున్నారు.



## మండలంలో కార్తీక పౌర్ణమి

కాల్వ శ్రీరాంపూర్: ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ఆలయాలకు వెళ్లి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని యోగస్తా అయ్యప్ప ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు గంగారం గ్రామపంచాయతీ ఉషన్న పల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేదీప్యమానంగా రామప్పలో కార్తీక పౌర్ణమి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ఉదయం ఐదు గంటల నుండే దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు శ్రీ రామలింగేశ్వర స్వామికి వేదమంత్రాలతో అభిషేకములు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కనువిందు చేశారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు శివనామ స్మరణలతో దేవాలయం మారు మ్రోగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి భక్తులు తీసుకువచ్చిన పంచామృతములతో పూలు పండ్లు వివిధ రకాలైన పూజా ద్రవ్యములతో పూజలు చేసి పూజారులు శివలింగాన్ని కనువిందు చేసేలా అలంకరించారు. దేదీప్యమానంగా వెలుగొందిన శ్రీ రామలింగేశ్వర స్వామిని తనివి తీరా చూసిన భక్తులు పులకరించిపోయారు




## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మంథని పట్టణంలో బుధవారం పలు దేవాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుండే గోదావరి తీరంలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి దేవాలయాలలో ఉసిరి దీపాలను వెలిగించారు. అదేవిధంగా ఉసిరి చెట్ల కింద ఉసిరిక దీపాలను వెలిగించారు. స్థానిక సురాబాండేశ్వర స్వామి దేవాలయం వద్ద మహాదేవ పిరమిడ్ ధ్యానుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యానులు ఉసిరిచెట్టు కింద దీపాలను వెలిగించారు. మహాదేవ పిరమిడ్ నిర్వాహకురాలు కొమురవెల్లి సునీత విజయ కుమార్ ఆధ్వర్యంలో సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయాలలో వేద పండితుల ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి విజయకుమార్ తో పాటు పిరమిడ్ ధ్యానులు ప్రేమలత, కొమురోజు రమ్య, మాచీడి సుజాత, నిర్మల, మనమ్మ, రమ శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు కళ్యాణి, రమ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కాచే శశిభూషణ్

మంథని ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యుడిగా మంథని పట్టణానికి చెందిన శశి భూషణ్ కాచే ను నియమిస్తూ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమీటీని అఖిల భారత కాంగ్రేస్ కమీటి తెలంగాణ ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ కమారి మీనాక్షి నటరాజ్ అనుమతితో 13 సభ్యులతో పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వు జారీ చేసారు. ఈ కమీటీలో మరోసారి కాచేశశిభూషణ్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఈ కమిటీలు నా పేరు సిఫార్సు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఛైర్మన్ పి. రాజేష్ కుమార్, నియమించిన పిసిసి అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాచే శశిభూషణ్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షణ వ్యక్తం చేశారు.

## బెస్తపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**మంథని రూరల్ ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగాదేవి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. బుధవారం మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో గంగాదేవి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగపుత్రుల కుల సంఘం నాయకులు పట్టు వస్త్రాలతో పూల అలంకరణ నిర్వహించి, దీపాలతో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామస్తులతో పాటు పెద్దపెల్లి జిల్లా, మంచిర్యాల జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొని భారీ ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ధర్మపురి వార్త

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

ప్రభాతవార్త, పెగడపల్లి,

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ దళారులు నమ్మి రైతులు మోసపోవద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిండా ముంచారని, తప్ప తాలు పేరుతో ఐదు కిలోల నుంచి పది కిలోలు కట్ చేసి, రైతులను ముంచారని విమర్శించారు. తప్ప తాలు పేరుతో ప్రజా ప్రతినిధులు కోట్లు దండుకున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాయకులు పరిశీలించింది ఎప్పుడూ లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులపై లేని ప్రేమ ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు రైతులపై ప్రేమ వలకబోస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా



ప్రభుత్వమని, మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల ప్రకారం గత పది రోజుల నుండి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని, ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు వొరగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్ ,విజయభాస్కర్, మండల నాయకులు తడగొండ రాజు, పూసాల తిరుపతి, ఎల్లకొండ కృష్ణ హరి , బొడ్డు రమేష్, ముంజ మహిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

వెల్గటూర్ ప్రభాత వార్త:



ఉమ్మడి వెల్గటూర్ మండలంలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది.శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలన్నీ జనసంద్రంతో కిటకిటలాడాయి.బుధవారం తెల్లవారు జామునుంచే గోదావరి నది తీరాల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిక్కిరిసి పోయింది.సుదూర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి కోటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు సతీసమేతంగా బుధవారం ఉదయం కోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.వేకువ జామునే గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి,ఆలయ సన్నిధిలో కార్తీక దీపాలతో మహిళలు మొక్కులు మొక్కుకున్నారు.కోటిలింగాల పుష్కర ఘాట్లన్నీ భక్తులతో కిక్కిరిసి పోయి మరోసారి పుష్కర శోభను తలపించాయి.ఆలయ ఈవో కాంతారెడ్డి,చైర్మన్ రమేష్,సభ్యులు వెంకటేష్,తదితరులు భక్తుల కోసం ఏర్పాట్లను చేశారు.కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్ లుగా సేవలు అందించారు.మండలంలో ఇంటింటా వాడ వాడలా కార్తీక శోభ సంతరించుకుంది.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త





ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకల్ని భక్తులు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు, వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి నదిలో దీపాలను వదిలారు. అనంతరం దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. నృసింహ స్వామి దేవాలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు చుట్టూ ప్రదక్షణలు చేసి, దీపాలను వెలిగించారు. అలాగే అదే ఉసిరిక చెట్టు కింద వేద బ్రాహ్మణులకు దీప దానం చేశారు. వేలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలి రావడంతో దేవాలయం తో పాటు క్షేత్రమంతా భక్తులతో నిండిపోయింది. క్షేత్రంలో ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది.

## పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం ,నేరెళ్ల గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి నేరెళ్ల హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు బుధవారం రూ.9 వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన మామిడిపల్లి రాజేశం, మల్లవ్వ దంపతుల కూతురు దీపిక వివాహం ఈ నెల 7 న జరగనుండగా, దీపిక తండ్రి గతంలో మరణించడంతో వీరి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. దాంతో గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వివాహ ఖర్చులకోసం తమ వంతుగా ఇట్టి సాయం అందించారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

కార్తిక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాల లో మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ని శివాలయం, చిల్వాకోడూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, రాపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వెనుగుమట్ల, శ్రీరాములపల్లి, రంగదాముని పల్లె,లోత్తునూర్ లలో మార్కండేయ ఆలయాలు,లక్ష్మీపూర్ ముక్తేశ్వరస్వామి ఆలయాల కు సర్వాంగ సుందరంగా అలంకరించారు.భక్తులు ఉదయం నుండి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం లో దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి పోసిన ఒడి బియ్యం తో భక్తులకు మహా అన్నప్రసాదం నిర్వహించారు.అలాగే బీంరాజుపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.సాయంత్రం మండల కేంద్రంలో యువసభర్తృతి యూత్ ఆధ్వర్యం లో మహా దీపోత్సవం నిర్వహించారు.భజన కీర్తనలు పాడుతూ భజనలు చేశారు.వాసవి మాత ఆలయం లో దీపోత్సవం అనంతరం మహిళల చే సామూహిక మణి దీపవర్ణన పారాయణం చేశారు.. ఈ



కార్యక్రమాలలో అర్చకులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చార్యులు,తిరునహరి సత్యనారాయణ,ఎదులాపురం భాస్కరాచార్యులు, అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్, గొల్లపల్లి విజయదుర్గా సేవాసమితి, నవదుర్గ సేవ సమితి సభ్యులు,వాసవి మాత ఆలయంలో మహిళలు వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## జూదరుల అరెస్టు

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలో పేకాట స్థావరంపై జగిత్యాల కు చెందిన సిసిఎస్ పోలీసులు బుధవారం దాడి చేసి పేకాట ఆడుతున్న 6 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్థానికంగా ఓ ఇంట్లో పేకాట ఆడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి, వారిని పట్టుకున్నారు. వారి నుండి రూ.4200 స్వాధీన పరచుకున్నారు.

## ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ డీకేకు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారులుగా పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం సందర్భంగా హాజరై మొక్కను అంద జేసి శుభాకాంక్షలు తెలి పిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## శైవ క్షేత్రాలు భక్తులతో కార్తీక శోభ నెలకొంది

### శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు శ్రీ మార్కండేయ దేవాలయం, గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, బ్రాహ్మణ విధి హరిహర ఆలయం, విశ్వేశ్వరాలయం, టవర్ ప్రాంతంలోని శివాలయం శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయలలో కార్తీక పౌర్ణమి చతుర్ధి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో బుధవారం ఉదయాత్ పూర్వం నుంచే భక్తులు, మహిళలు కుటుంబ సమేతంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మహాదేవునికి బిల్వపత్రాలు సమర్పించి, కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణోత్తములకు దీప దానాలు, కూసుమాండధానాలు, సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులచే స్వామివార్ల నామస్మరణతో భజనలతో ఆలయమంతా స్వామి అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మార్మోగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందేసి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవకుమార్, ఫౌండర్స్ గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, మరియు వారి సహోదరులు, మరియు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, అర్చకులు రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, శశాంక శర్మ,, భార్గవ శర్మ, ఆలయ సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు, అధిక సంఖ్యలో మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

### - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులలో రోడ్ల వెంట తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు జరిపేలా చర్యలు చేపట్టాలి అని అన్నారు. మొంథా తుఫాన్, అకాల వర్షాల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులందరూ కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నాడే తప్ప ఇంత వరకు రైతులకు ఎలాంటి సాయం అందించకపోవడం దుర్మార్గం అని అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం అవుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మంత్రులు పదవుల కోసం పాకులాడుతున్నారని అన్నారు. హుజురాబాద్ తో పాటు అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాలలో వరి, పత్తి, పంటచేలు నష్టం జరిగిన అధికారులు ఇప్పటి వరకు ఈ రైతుకు సాయం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని అన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని, అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదని మండిపడ్డారు. తక్షణసాయంగా వరికి ఎకరానికి రూ. 25,000 ప్రభుత్వం ప్రకటించి నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాలను, మార్కెట్ యార్డులలో ఉన్న ధాన్యాలను, రోడ్ల వెంట ఆరబోసుకున్న ధాన్యాలను ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న పరిస్థితులపై, అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం రాశులను, జరిగిన పంట నష్టాన్ని సంబంధిత శాఖ అధికారులతో సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలని, తక్షణ సహాయ చర్యలు వెంటనే అందించాలని ఆయన కోరారు. తడిసిన ధాన్యాలను, రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా, ఎలాంటి నిబంధనలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని ఆయన అన్నారు.

# ఇస్కాన్ ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## ❖ఇస్కాన్ హరే కృష్ణ ఆలయంలో

### శ్రీ గోవర్ధన్ పూజ మహోత్సవ జాతర

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోగల శ్రీ శ్రీ రాధా గోవర్ధన ధారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం గోవర్ధన్ పూజ జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా 108 రకాల నైవేద్యాలతో గిరిగోవర్ధన పర్వతం రూపంలో అలంకరించి భగవంతుడికి సమర్పించారు. మహా ప్రసాదలను ఆలయానికి విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకం, గోపూజ, గిరి గోవర్ధన శిల అభిషేకం, హారతి, ప్రత్యేక దివ్య దర్శనం నిర్వహించారు. రాధా కృష్ణ ల ప్రత్యేక అలంకరణతో భక్తులకు కనివిందు గా దర్శనం జరిగింది. ఇస్కాన్ నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ కార్తీక దామోదర మాసం లో జరిగిన గిరి గోవర్ధన లీలా దామోదర లీలా గురించి ప్రవచనం ఇవ్వగా..హరినామా కీర్తనలతో భక్తులు పరవశించి పోయారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# వైభవంగా పంచ సహస్ర దీపాలంకరణ

### ⦿ దీపాలతో నిండిన కోనేరు

ధర్మపురి,ప్రభాతవార్త





కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో బుధవారం రాత్రి శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానం ఆధ్వ ర్యంలో పంచ సహస్ర దీపాలం కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు మంటపం పైన స్వామివారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే కోనేరు మెట్ల పైన దీపాలను ఏర్పాటు చేయగా, దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు దీపాలంకరణ కార్యక్రమాన్ని ప్రారంభించగానే, భక్తులు మెట్ల పైన దీపాలను వెలిగించారు. దీపాలన్ని వెలగగానే కోనేరు అంతా దీపాలతో వెలుగులు విరజమ్మింది. వేలాదిమంది భక్తులు తరలిరావడంతో కోనేరులో భక్తుల సుందడి కనిపించింది. భక్తులు మంటపం పైన ఉన్న స్వామివారిని దర్శించుకుని దీపాలంకరణ కార్యక్రమాన్ని తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి, గొల్లపెల్లి ఎస్ఐలు ఉదయ్ కుమార్,సాగర్ లు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం పాలక మండల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# 7న శాతవాహన రెండవ స్నాతకోత్సవం

### వేడుకలకు హాజరుకానున్న గవర్నర్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



కరీంనగర్ శాతవాహన యూని వర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి ముస్తాబవు తుంది. ఈ నెల 7న వేడుకలు యూనివర్సిటీలోని క్రీడా ప్రాం గణంలో జరుగనున్నాయి. స్నాతకోత్సవాన్నీ శుక్రవారం పం డుగ వాతా వరణంలో నిర్వహిం చేందుకు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతు న్నాయి. ముఖ్యఅతిథిగా చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానున్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీ.జే.రావుతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు. స్నాతకోత్సవం ఏర్పాట్లతో పాటు వివిధ అంశాలపై శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాటల్లో.... .గతంలో 2019లో ప్రథమ స్నాతకోత్సవం నిర్వహించడం జరిగింది.. మొత్తం129 మంది విద్యార్థులకు 161 బంగారు పతకాలు గవర్నర్ చేతుల మీదుగా అందుకోనున్నారు. వివిధ అంశాల్లో పరిశోధనలు పూర్తి చేసిన 25 మందికి పీహెచ్ డి పట్టాలు అందజేయనున్నారు. నవంబర్ 7న ఉదయం 9.30 గంటలలోపు స్నాతకోత్సవ ప్రాంగణంలో ఎవరికి కేటాయించిన సీట్లలో వారు కూర్చోవాలి..ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:05 పూర్తవుతుంది.

### విద్యార్థులకు మేలు జరుగుతుంది:

గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న విద్యార్థులకు భవిష్యత్ లో మంచి అవకాశాలు ఉంటాయి. యూనివర్సిటీలో బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ విధానం విద్యార్థులకు అమలు చేయడం జరుగుతుంది. నైపుణ్యతతో విద్యార్థులు పట్టాలు పొంది బయటకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో బయోమెట్రిక్ అమలు చేస్తున్నాం.

### అభివృద్ధి జరిగింది:



వైస్ చాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే అభివృద్ధి చేశాను. కొత్త కోర్సులు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించాము. విదేశీ పర్యటన ద్వారా యూని వర్సిటీ అభివృద్ధి కోసం నిధులు తీసుకు రావడం జరిగింది... యూనివ ర్సిటీలో జరిగే రెండవ స్నాత కోత్స వాన్ని ప్రతి ఒక్కరు కలిసికట్టుగా విజయవంతం చెయ్యాలి.. యూనివర్సిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచే స్తున్నాను. వీలైతే 3వ స్నాతకోత్సవం నిర్వహిస్తాను.